# గుప్త రహస్యం

రచన
పూరణ్‌ధని దాతాదయాల్
మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజ్



అనువాదం
జ్యోతిరాణి

ప్రోత్సాహకులు
దయాల్ ఆనందరావు మహారాజ్
దయాల్ శివమంగళ్ సింగ్ మహారాజ్

ప్రకాశకులు
రాధాస్వామి జనరల్ సత్సంగ్
రాజపుత్ వాడి, హన్మకొండ.

# గుప్త రహస్యం

రచన

పూరణ్‌ధని దాతాదయాల్

మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజ్

అనువాదం

జ్యోతిరాణి

ప్రోత్సాహకులు


దయాల్ ఆనందరావు మహారాజ్

దయాల్ శివమంగళ్ సింగ్ మహారాజ్

ప్రకాశకులు

రాధాస్వామి జనరల్ సత్సంగ్

రాజపుత్ వాడి, హన్మకొండ.



దాతాదయాల్ మహర్షి
శివప్రత్ లాల్ వర్మన్

# విషయ సూచిక


| అంశం | పేజీ |
|---|---|
| మా ధ్యేయం - దయాల్ నందూభాయిజీ మహారాజ్ | v |
| భూమిక - దయాల్ నందూభాయిజీ మహారాజ్ | vi |
| పీఠిక - దయాల్ శివమంగళసింగ్ మహారాజ్ | viii |
| పరిచయం - ఆచార్యులు ఈశ్వరయ్య మహారాజ్ | ix |
| సంకల్ప బలం - జ్యోతిరాణి | x |
| ప్రార్థన | xi |
| పుస్తక ప్రచురణార్థం ఆర్థిక సహకారం అందించినవారు | xii |
| మొదటి ప్రకరణం - గురు మహాత్మ్యం | 1 |
| రెండవ ప్రకరణం - గురు మహాత్మ్యం | 4 |
| మూడవ ప్రకరణం - వేదాంతం-రాధాస్వామిమతం | 9 |
| నాలుగవ ప్రకరణం - శబ్ద మహిమ | 14 |
| ఐదవ ప్రకరణం - నామం - వాచ్య లక్ష్యాలు | 21 |
| ఆరవ ప్రకరణం - అభ్యాసంలో ఉన్నతి పొందే రహస్యం | 29 |
| ఏడవ ప్రకరణం - సంత్ మతం | 32 |
| ఎనిమిదవ ప్రకరణం - ఆదర్శం (ఇష్టదైవం) వాస్తవం | 36 |
| తొమ్మిదవ ప్రకరణం - అంతిమ శబ్దం | 39 |
| పదవ ప్రకరణం - కబీర్ సాహెబ్ దోహాలు | 40 |
| పదకొండవ ప్రకరణం - జీవన్ముక్త దశ-కబీర్ సాహెబ్ శబ్దాలు | 43 |

# మా ధ్యేయం

నేటి యుగంలో భయమనే మేఘాలు విశ్వమంతటా కమ్ముకున్నాయి. ఆటంబాంబులు, హైడ్రోజన్ బాంబులు, పెద్ద పెద్ద రాకెట్లు ఎంతగానో భయపెడుతున్నాయి. వరదలవల్ల దేశానికి జనహాని, ధనహాని కలుగుతూనే ఉంది. పరస్పర అసహ్యం, ద్వేషం, కలహాలు ఉధృతమవుతున్నాయి. ఇలాంటి భయానక పరిస్థితి ఒకవైపు నెలకొని ఉండగా, మరొక వైపు సంత్ రూపంలోని సూర్యులు లోకంలో శాంతిమయ వాతావరణాన్ని ప్రతిష్ఠాపించేందుకు సాక్షాత్కరించి ఈ భయానక మేఘాల నీలి నీడలను తొలగించే ప్రయత్నంలో ఉన్నారు.

వర్తమాన కాలంలోని ఈ దుస్థితిని చూసి ఆంతరికంగా శాంతి ఉత్పన్నం చేసే ధ్యేయంతో ఈ 'శివ' అనే మాసపత్రిక వెలువరించబడింది. వ్యక్తిగత శాంతి వలన ఇళ్ళల్లో, వీధులలో, గ్రామాలలో, నగరాలలో సామూహిక శాంతి ఏర్పడుతుంది. ఒక వ్యక్తికి ఆంతరిక శాంతి ప్రాప్తిస్తే రేడియో తరంగ సిద్ధాంతాన్ని అనుసరించి అతని నలువైపులా శాంతియుత వాతావరణమే ఉత్పన్నమవుతుంది. ఇలా సమస్త విశ్వంలో శాంతి వ్యాపిస్తుంది.

ఈ శాంతిని పొందేటందుకే సత్పురుషుల సత్సంగం, వారి ప్రవచనాల శ్రవణం, మననం చేయాలి. ఆచరించాలి. ఈ 'గుప్త రహస్యాల'ను 'శివ' మాసపత్రిక ప్రచురిస్తోంది. ఇళ్ళలో కూర్చున్న మీకు ఈ విషయాలను గుర్తు చేస్తున్నది. దాన్ని స్మరించి ఆచరించడానికి దోహదం చేస్తోంది. సంత్ మతంలో మొదటి తరగతి స్మరణ. సత్పురుషుల వచనాలను విని పదే పదే వాటిని స్మరించాలి. ఆలోచించి విచారించాలి. దీని వలన మనసులోని వికారాలు దూరమవుతుంటాయి. ముందరి మార్గం సుగమమవుతుంది.

సాధారణంగా శాంతి తేలికగా లభించదు. దీనికోసం ఇంకా ఇతర ప్రయత్నాలు కూడా చేయాలి. దీనిని పొందేందుకు కొంత మూల్యం వెచ్చించాలి. ఆ మూల్యం రూపాయలు, పైసలు, వస్త్రాభరణాలు కావు, సంతులసేవ చేయాలి. సంతులు ధన ద్రవ్య గౌరవాదరాలను ఆశించరు. వారు జగత్కల్యాణం కోసం అవతరిస్తారు. ఆదర్శవంతులై జగత్కల్యాణార్థం కార్యాలు నిర్వహిస్తారు. వారి పనులలో స్వార్థం ఉండదు. దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజ్ అమూల్య సాహిత్యం, పరమసంత్ పరమ దయాల్ పండిత్ ఫకీర్ చంద్ మహారాజ్ జీవనం ప్రస్తుత సమయంలో కనిపిస్తున్న ప్రత్యక్ష ప్రమాణాలు. కొందరు ఇతర సంతు మహాత్ములు కూడా ఇలాంటి కార్యాలు చేస్తున్నారు.

ఇది బుద్ధివాదయుగం. తర్కవితర్కాలు, విమర్శలు, పరస్పర దూషణ ఖండనలు వంటి వాటిలో లోకులు ముందుగా వుంటున్నారు. నిగూఢమైన మాటలు సులభంగా అర్థం కావు. చాలా

కాలం వరకు వాటిలో చిక్కుకునే ఉంటారు. అందుకే ఆ గూఢతత్వాన్ని సరళమైన పదాలలో స్పష్టంగా వర్ణించటం జరిగింది. దయాల్ ఫకీర్ చంద్ మహారాజ్ 'సారభేదం' రాశారు. 'శివ'లో గత మాసం 'మర్మదేశం' ప్రచురించాం. ఈ సంచికలో 'గుప్త రహస్యం' ప్రచురిస్తున్నాం. ఇకపై 'సార సందేశం' వెలువరించబోతున్నాం. వీటిని శ్రద్ధగా చదివితే ఒక ముఖ్యమైన అంశం గమనించవచ్చు. ఎంతో కఠోరమైన తపస్సు చేసి ప్రాప్తించుకునే అమూల్య రత్నాల వంటి ఈ గూఢతత్వాల విషయాలు స్వల్పాతి స్వల్పమైన విలువ చేసే గుడ్డి గవ్వలకే దోచుకొమని అందించబడుతున్నాయి. కానీ.... ఏం చెప్పగలం. వీటిని దోచుకునే వారే దొరకటం లేదు.

ఇంకా విస్తృతంగా చెప్పకుండా క్లుప్తంగా వివరిస్తున్నాను. సతగురువుకు నిజమనసు నిచ్చి, ఆయన సత్సంగంలో పాల్గొనటమే సంతులసేవ. ఆయన వాక్కులను, సందేశాలను సంపూర్ణంగా నీ అంతరంలోనికి చేర్చుకో. ఆకళింపు చేసుకో. దానిని ఆచరించి జీవితాన్ని సుఖమయం, శాంతిమయం చేసుకో. రెండవ సేవ ఏమిటంటే సద్గురువు వాణిని, సందేశాన్ని నిస్వార్థ భావంతో ఇతరులకు చేర్చు చాలు! భగవంతుడు నీకు శుభం చేకూరుస్తాడు.

**- నందుభాయీ**

# భూమిక

'అమూల్యకానుక' అని చెప్పదగిన ఈ పుస్తకంలో సారతత్వం, వాస్తవికతలను ఇష్టపడేవారి ఆత్మిక ఉన్నతి కోసం అత్యంత సరళ, సాధారణ వ్యవహారిక భాషలో జ్ఞాన సంకేతాలను ఇవ్వటం జరిగింది. వీటి అధ్యయనం వలన దృష్టి ఉన్నతం, హృదయం విస్తృతం-విశాలం, ఆత్మజ్ఞాన భావాలు మరింత సూక్ష్మం అవుతాయి. ఇవి ఇష్టపదానికి చేరడానికి ఆధ్యాత్మిక నిచ్చెనలవలె పనిచేస్తాయి. ఇవి దైనిక జీవనంలో గొప్ప పరివర్తనను ఉత్పన్నం చేసి సత్యమైన ఆనందం ప్రాప్తించుకోవటంలో సహాయపడి వాస్తవాన్ని తెలుపుతాయి. జీవనం ఆచరించే జీవనంగా మారుతుంది.

దీని అధ్యయనం వలన జన సామాన్యానికి ఆలోచించి, అర్థం చేసుకుని ఆసక్తిని తీవ్రతరం చేయగల శక్తి లభిస్తుంది. ముఖ్యంగా అభ్యాసికులకు - వాళ్ళు ఏ చక్రం-ఏ స్థానం పై అభ్యాసం చేస్తున్న వారైనా దీని అధ్యయనం అత్యంత లాభదాయకమని తెలుస్తుంది.

దీని అధ్యయనం వలన మనలోని లోపాలను శీఘ్రాతిశీఘ్రంగా దూరం చేసి జీవనం బాగుచేసుకునే అవకాశం లభిస్తుంది. భ్రమల తెరలు శాశ్వతంగా తొలగిపోతాయి. నిజస్వరూపం దాకా, వాస్తవం దాకా, సారతత్వం దాకా చేరుకునే అవకాశం లభిస్తుంది.

ఈ పుస్తకంలో మొదటి, రెండవ ప్రకరణాలలో గురువు యొక్క మహాత్మ్యం వర్ణించటం జరిగింది. సంత్ మతానుయాయులు, ఆధ్యాత్మిక జ్ఞాన జిజ్ఞాసువులు గురు మహాత్మ్యాన్ని అర్థం చేసుకోకుంటే సాఫల్యం పొందటం చాలా కష్టమవుతుంది. గురువుఏమిటి? అనే విషయం అర్థం కాకుంటే  కేవలం ప్రాపంచిక ఆదర గౌరవాలిచ్చినంత మాత్రాన నీ పని నెరవేరదు. ఒక చిత్రకారుడు తన చేతితోనే తన ఇష్టదైవం యొక్క సుందర చిత్రాన్ని చిత్రించి, దానిని సర్వవ్యాపకుడని నమ్మి పూజిస్తాడు. సిద్ధిని పొందుతాడు. ఇప్పటివరకు చాలా కొద్దిమందికే అర్థమైన రహస్యం ఇది.

ఇదే విధంగా మూడవ ప్రకరణంలో రాధాస్వామి లేక సంత్ మతం, వేదాంతాలను బోధించబడింది. దీని వలన వేదాంతం లేక వాచక జ్ఞానంలో చిక్కుకున్న సోదరులకు ముందుకు సాగే అవకాశం లభిస్తుంది.

నాలుగవ ప్రకరణంలో 'శబ్ద మహిమ' వర్ణించబడింది. మనసు, వాక్కుల గమ్యం ఉన్నంత వరకు అంతటా శబ్దమయమే అయి ఉంది. శబ్దం వల్లనే అన్నీ ఉద్భవించాయి. 'శబ్దం' ను అర్థంచేసుకోకుంటే అంతిమ పదానికి చేరటం కష్టం.

ఐదవ ప్రకరణంలో వాచ్యలక్ష్యాలను వ్యాఖ్యానించటం జరిగింది. దీని వలన అభ్యాసికుని దృష్టి లక్ష్యం వైపు ఉండాలనీ, వాచ్యంలో చిక్కుకు పోకూడదనీ చెప్పబడింది.

ఆరవ ప్రకరణంలో అభ్యాసంలో ఉన్నతిని పొందేటందుకు స్మరణ, ధ్యానం, భజనల రహస్యాలను స్పష్టం చేయటం జరిగింది. దీని వలన అభ్యాసికి పూర్తిగా అర్థమై ముందరి మార్గం సుగమం అవుతుంది. ఇదే విధంగా ఏడవ ప్రకరణంలో సంత్‌మతం, ఎనిమిదవ ప్రకరణంలో ఆదర్శం, వాస్తవికతల వర్ణన ఉంది. అంతిమ ప్రకరణంలో సారానికి సంబంధించిన మాటలు వివరించబడ్డాయి.

చివరలో కబీర్ సాహెబ్ గారి కొన్ని సారగర్భిత శబ్దలను అంతిమ పదం వైపు సంకేతం చేస్తూ ఇవ్వటం జరిగింది.

ఈ చిన్న పుస్తకంలో దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజ్ రహస్యాంశాలను వివరించారు. వీటిని ఆచరించటం వలన అభ్యాసి కేవలం ఆరు నెలల్లో "సారజ్ఞానం"ను అర్థం చేసుకోగలడు. తన దైనిక జీవనంలో ఆచరించి ఆత్మిక జ్ఞానధనాన్ని సంపాదించి ఆగర్భ శ్రీమంతుడు కాగలడు.

- నందూభాయీ

# పీఠిక

బాధల నుండి, బంధనాల నుండి, పాపాల నుండి మానవజాతికి విముక్తి ప్రసాదించేటందుకు పరమాత్ముడు మానవరూపంలో అవతరిస్తూనే ఉన్నాడు. అలా అవతరించిన మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజ్ వేలాది మందిని దుఃఖాల నుండి విడిపించి శాశ్వతశాంతిని ప్రసాదించారు.

"గుప్తరహస్యం" పేరుతో దాతాదయాల్ రాసిన అమూల్యఉపదేశాలను తెలుగులోకి అనువదించటం నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. గుప్త రహస్యంలోని అమూల్యమైన ఉపదేశాలను, రహస్యాలను తెలుసుకుని లాభాన్ని పొందండి. ఈ పుస్తకం సమర్థవంతంగా అనువదించిన శ్రీమతి జ్యోతిరాణిని మహర్షి మహారాజ్ అనుగ్రహించుగాక! ఆమెకు, పుస్తక ప్రచురణకు ప్రోత్సహించిన హుజూరాబాద్ సత్సంగ బృందానికి, ద్రవ్యమొసగిన సత్సంగీయులకు నా ఆశీస్సులు, శుభాభినందనలు!

నిజామాబాద్ — 'శివ'

20-12-1998 — (శివమంగళసింగ్)

# పరిచయము

"రహస్యం హ్యేతదుత్తమం" అన్నాడు శ్రీకృష్ణభగవానుడు. ఈ పరమార్థ విద్య, పరమరహస్య మైనదనియు, మహోత్కృష్టమైనదనియు తెలుపబడినది. కాని అర్జునుని యందు తగిన యోగ్యతలు ఉన్నందున శ్రీకృష్ణుడు అతనికీ రహస్యమును బట్టబయలు చేసి వైచెను. ఇదే మాట కబీరు గారు తన ప్రియశిష్యుడైన ధర్మదాసు నుద్దేశించి అంటాడు.

"ధర్మదాస్ తొహి లాఖ్ దుహాయి
సార్ భేద్ బాహార్ న జాయి."

అటువంటి పర రహస్యాన్ని హుజారు దాతాదయాళుడు "గుప్త రహస్యము" అను చిన్న పొత్తములో అతి సులువైన భాషలో రచించిరి. జిజ్ఞాసువులైన అభ్యాసకులు శ్రద్ధతో పాటించిన ఎడల కేవలం ఆరుమాసముల వ్యవధిలో జ్ఞాన ప్రాప్తి పొందగలరు.

కావున జిజ్ఞాసువులు, ఉత్తమ భక్తులై, ఈ పరమార్థిక మహోత్కృష్టమైన రహస్యాన్ని గ్రహించి అతి తొందరలోనే ఆధ్యాత్మిక సంపదను పొంది కృతార్థులగుదురు గాక!

ఈ గ్రంథమును తెనుగులోనికి అనువదించిన చి॥ ల॥ సౌ॥ జ్యోతిరాణికి మరియు తగు ప్రేరణనందించి ధన సహాయ్యము నొసగిన హుజూరాబాదు సత్సంగ బృందమునకు నా యొక్క హృదయపూర్వక ఆశీస్సులు అందించుచున్నాను.

వారికి దాతాదయాళుడు ఆయురారోగ్య సంపదలు నొసగు గాక!

ఇట్లు

20-12-1998

**యం. ఈశ్వరయ్య**
ఆచార్యులు
సికింద్రాబాదు

# సంకల్ప బలం

"సత్ సంగత్ కే నహీం సునే బచన్, సున్‌కర్ భీ నహీం హోతా హై మనన్ ।
నిష్ఫల్ జాతా హై మేరా జనమ్, మన్ హారా హారా హారా హై" ॥

గురుదాతా దయాకీ దృష్టికరో-జగ్‌మే నహీం కోయీ హమారా హై" అంటూ ఆర్తితో, భక్తి ప్రపత్తులతో వేడుకున్నప్పుడు సతగురువు తన దయాదృష్టిని ప్రసరించి తీరుతాడు. మనం ఒక్కడుగు ముందుకు వేస్తే ఆయన పదడుగులు మన వద్దకు నడిచి వస్తాడు. శబ్ద ప్రకాశరూపంలో ప్రతివారిలోనూ విరాజమానమైఉన్న ఆయనను చేరుకోవాలంటే తద్రూపం పొందాలి. సత్, ప్రేమ, దయలను అలవరచుకోవాలి. వాటిని దైనిక జీవనంలో ఆచరిస్తేనే సతగురువుకి ప్రీతిపాత్రులమవుతాం. రోజువారి సంపాదన కోసమే గాక పరమార్థ సంపాదన కోసం కూడా సమయం వెచ్చించాలి. సాధన, సత్సంగం చేయాలి. ఆధ్యాత్మిక సాహిత్యం చదవాలి. ఆచరించాలి. సంత్ శిరోమణి దాతాదయాల్ మహారాజ్ ఇహలోక, పరలోకాలలో సత్సంగీయులు ఆచరించవలసిన అంశాలనన్నిటినీ సాహిత్య రూపంలో మనకు అందించారు. వాటిని తెలుగులో అందరికీ అందించాలని పూజ్యులు ఆనందరావు మహారాజ్ సంకల్పించారు. అందుకు ఎనలేని కృషి చేశారు. ఆయన ఆనాడు ప్రారంభించిన అనువాద కార్యక్రమం ఆయన ఆశీర్వాదం వలన, సంకల్పబలం వలన ఇప్పటికీ నిర్విఘ్నంగా కొనసాగుతూనే ఉంది. "గుప్తరహస్యం" లో దాతాదయాల్ మహారాజ్ అమూల్యవచనాలను రాశారు. తరతరాలవరకు తరిగిపోని జ్ఞాననిధులను మనకు మిగిల్చి వెళ్ళారు. వీటిని చదివి ఆచరిస్తే చాలు! జన్మ సార్థకమవుతుంది.

గ్రంథకర్త పూజ్యులు దాతాదయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజ్‌కూ, సంత్ సత గురువక్త్ పరమ దయాల్ పరమ సంత్ పండిత్ ఫకీర్ చంద్ మహారాజ్‌కూ, దయాల్ ఆనందరావు మహారాజ్‌కూ, "గుప్త రహస్యం" హిందీ కృతికి సంపాదకీయం రాసిన దయాల్ నందూభాయిజీ మహారాజ్‌కూ శతకోటి ప్రణామములర్పిస్తున్నాను. పీఠిక రాసి ఆశీర్వదించిన పూజ్యులు శివమంగళ్ సింగ్ మహారాజ్‌కూ, ఆచార్యులు శ్రీఈశ్వరయ్య మహారాజ్‌కూ, ఈ పుస్తకం తెలుగులో అనువదించమని ప్రోత్సహించిన సోదరులు శ్రీ ఎం. మార్కండేయగారికీ, శ్రీ గోగుల శివానందం గారికీ, శ్రీ చంద్రమౌళిగారికీ, ప్రచురణార్థం ఆర్థికంగా సహకరించిన దాతలకూ, సత్సంగ సోదర సోదరీమణులందరికీ ప్రేమతో హృదయపూర్వకంగా రాధాస్వామి.

**- జ్యోతిరాణి**

రాధాస్వామి సత్సంగ భవనం

20-12-1998 సికింద్రాబాదు

# ప్రార్థన

జన్ కో దీనతా జబ్ ఆవై ॥ టేక ॥

రహే అధీన దీనతా భాషై, దుర్మతి దూరి బహావై ।

సో పద దేఁవు దాస్ అపనే కో, బ్రహ్మాదిక్ నహిఁ పావై ॥ 1

ఔరన్ కో ఊంచో కరి జానై, ఆపున్ నీచ్ కహావై ।

తుమతేఁ అవధూ సాంచ్ కహతు హోఁ, సో మేరే మన్ భావై ॥ 2

సబ్ ఘట్ ఏక్ బ్రహ్మ కో జానై, దువిధా దూర్ బహావై ।

సకల భరమనా త్యాగీ అవధూ, ఇక్ గురుకే గున్ గావై ॥ 3

హోయీ లౌలీన్ ప్రేమ లౌలావే, సబ అభిమాన్ నసావై ।

సత్త్ శబ్ద మే రహై సమాయీ, పఢి గుని సబ బిసరావై ॥ 4

గురు కీ కృపా సాధ్ కీ సంగత్, జోగ యుక్తి తే పావై ।

కహే కబీర్ సునో హో సాధో, బహురి న భవజల్ ఆవై ॥ 5

## మొదటి ప్రకరణం

# గురు మహత్యం

1. ప్రజలు గురుమతంలోకి వస్తారు. రాత్రింబగళ్ళు గురువు - గురువు అంటూ ఉంటారు. కానీ గురువు ఎవరో, ఏమిటో, ఏ ధ్యేయంతో తాము గురువును స్వీకరించారో, ఆయన దగ్గర ఎందుకు ఉపదేశం తీసుకున్నారో అర్థం చేసుకోరు.

2. మానవజీవనం సహాయం కోరుకునే జీవనం. మనిషి కొంత సహాయాన్ని ప్రాకృతిక రూపంలో కోరతాడు. ఏదో ఒక సహాయంలేనిదే ఏ పనీ చేయలేమని అర్థమయ్యాక మరొక వాస్తవాన్ని కూడా గుర్తించాలి. లోకంలో సర్వశ్రేష్ఠమైనది గురు సహాయమేనని తెలుసుకోవాలి.

3. గడ్డిపరక సైతం ఇతరులకు సహాయపడుతుంది. అపాయకరమైన నీటి అగాధంలో పడిన మనిషి గడ్డి పరక సహాయంతో ఆ ఆపద నుండి గట్టెక్క గలడు. విపత్తుల నుండి బయటపడగలడు. ఇది ఆలోచించి, పరిశీలించి, పరీక్షించిన విషయం. కొందరు గురువు సహాయం తీసుకున్నా శాంతిగా ఉండలేరు. వారి ముఖంలో సంతృప్తి కనిపించదు. దీనికి కారణం గురువును స్వీకరించిన అసలు లక్ష్యం ఏమిటో వారికి అర్థం కాలేదు. గురువు సహాయాన్ని వారు తీసుకోలేదు. వారు గురు మతంలో లేరనీ, అసలు ఇందులో సమ్మిళితం కాలేదనీ వారి నడవడి వలన స్పష్టమవుతుంది. వీరంతా మనో మతంలో ఉన్నారు. మనోమతంలోని అహంకారంతో స్పృహ లేని స్థితిలో ఉన్నారు. మనసులో అహంకారం ప్రభావం అధికంగా ఉన్నందున గురువుకి వీరి హృదయం లోపల స్థానం దొరకదు. ఆయన సహాయం వీరి చేతికి అందదు. ఇలాంటి స్థితిలో చింతాక్రాంతులై ఉంటారు. వీరి జీవనం సవరించబడక పోయినా, సమస్యలు పరిష్కారం కాకపోయినా ఆశ్చర్యమేమీ లేదు. మనసు కాలం, మాయలకు బానిస అనవచ్చు. బానిసదశలో అది పెరిగినపుడు, మనిషి బానిసత్వపు దశ వైపు, కాలం, మాయల వైపే వెళ్తాడు. అడుగడుగునా కాలం మరియు మాయల ఎదురుదెబ్బలు ఇతనికి తగులుతుంటాయి. ఒకవేళ ఇతడు తన మనసును గురువు అధీనం చేసి ఉంటే అడుగడుగునా ఇతనికి గురు సహాయం తప్పకుండా దొరికేది. సమస్త ఆపదల నుండి సురక్షితంగా గట్టెక్కేవాడు.

4. కాలం మరియు మాయలలో దుఃఖం ఉంది. ఎందుకంటే ఇవి క్షణభంగురమైనవి. సదా మారుతూ ఉంటాయి. వీటిలో స్థిరత్వం లేదు. అనుభవమైనా మనిషి వీటిని అర్థం చేసుకోలేడు. మనిషి కాలం-మాయల వైపే మొగ్గుతాడు. ఇక అతనికి గురువు సహాయం లభించాలంటే ఎలా లభిస్తుంది?

5. గురువనే పేరు దయాళునిది. ఎవరిలో దయ ఉందో అతడు దయాళుడు. దయ కలిగినవాడు దయాలుడు. కాలం అంటే సమయం. గడచిన సమయంలో పెనుగులాట, ఆకర్షణ ఉంది. కాలం దుష్టపిశాచం. దయాలుడు మిక్కిలి దయగలవాడు. కాలానికి అధీనుడై ఉన్న మనిషి తప్పుదారిపడతాడు. గురువు ఆధీనంలో ఉన్న మనిషికి అనుక్షణం శాంతి లభిస్తుంటుంది.

6. గురువు ఆదర్శం, ఇష్టుడు. గురువుకు మనసు నిచ్చినవారికి ఆయన దృశ్యమే, రూపమే స్ఫురిస్తుంది. ఆనందం సంతోషం లభిస్తుంటుంది.

7. విగ్రహాలను ఆరాధించేవారు విగ్రహాల్ని ఏర్పాటుచేసి ప్రాణ ప్రతిష్ఠ చేస్తారు. తను మలచుకున్న విగ్రహం ఎదుట వంగిన మనిషి "అఖండ మండలాకారం వ్యాప్తం ఏన చరాచరం"అనీ, నీవు సర్వవ్యాపకుడవు అంటాడే తప్ప, "ఓ శిలా విగ్రహమా! నేను నిన్ను తయారుచేశాను. అలంకరించాను" అని చెప్పడు.

8. దయాల్ మతం కూడా ఓ హద్దు వరకు విగ్రహారాధన మతమే! కేవలం జడ-చేతనత్వాల తేడా మాత్రమే ఉంది. చైతన్యంలేని విగ్రహం పట్ల చైతన్య రహితమైన భావన, చైతన్య వస్తువు వలన చైతన్య భావన ఉద్భవిస్తుంది. విగ్రహారాధకుడు రాతి విగ్రహాన్ని చూసినట్లు, చైతన్యమూర్తిని ప్రజలు చూడరు. గురుమూర్తి సాధారణమైన మనుష్యుడనే అనుకుంటారు. అందుకే ఇలా స్పష్టంగా చెప్పినా వారి మనసు ఇటువైపు మళ్ళదు.

గురు కో మానుష్ జాన్‌తే తే నర్ కహియే అంధ్ !
హోయె దుఃఖీ సంసార్ మే, ఆగే యమ కా ఫంద్ ॥

గురు కో మానుష్ మాన్‌తే, చరణామృత్ కో పాన్ ।
తే నర్ నరక్ హీ జాయేంగే, జన్మ జన్మ హోయె స్వాన్ ॥

విగ్రహారాధకులకు బోధపడినంత కూడా గురువును మనిషిగా భావించేవారికి బోధపడలేదని చెప్పవచ్చు. వారికి జడ చైతన్యమూర్తిల మధ్య గల భేదం తెలిస్తే 'మనోమతం యొక్క ఊహ నుండి సులువుగా విముక్తి లభించి ఉండేది. విషయం అర్థం కాలేదు. మనిషి దూరదర్శికానందు వలన, దృష్టిని ఒక పరిధికే పరిమితం

చేయటం వలన ఆధ్యాత్మికతవైపు ఎదగడానికి తన దృష్టికి అవకాశమీయలేదు. ఎక్కడున్నాడో అక్కడే ఆగిపోయాడు. అతడు అహంకారపు మత్తులో నిమగ్నం కావటమే దీనికి కారణం. ముసల్మానులు నమాజ్ చదివే సమయంలో తలపాగా తీసి ఎదురుగా పెట్టుకుని దానిని మక్కాగా(కాబాగా) భావిస్తారు. తలపాగా తలపాగాయే! కానీ దానిని అలా భావించుకున్న వాడు తన దృష్టిని స్థిరం చేయడానికి, మరోవైపు వెళ్ళకుండా ఉండడానికి దానిని మక్కాగా అనుకున్నాడంతే! దృష్టిని మరోవైపు మళ్ళనీయకుండా తను నమాజ్‌ను నిలకడగా చేయాలని అతడు పాగానే కాబాగా భావించాడు. అంతా భావనలోనే ఉంది.

సంత్ మతంలో చేరిన సత్సంగికి ఈ మాత్రం కూడా అర్థంకాకుంటే అతడు దయాల్ మతంలో చేరాడని ఎలా అనుకుంటాం? ఎవరి మాటలనూ పట్టించుకోనవసరం లేదు. అతని జీవన విధానాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది. అతని మనసు మృతిచెందిందా? జీవించే ఉందా? అనే విషయం అర్థమవుతుంది. మనసు అహంకార రహితమై ఉందా లేదా అని పరిశీలించాలి. ఇంకా అతని మనసు జీవించి ఉంటే అందులో గురువు ప్రభావం పడలేదనీ, అతడింకా కాలుని మతంలో ఉన్నాడనీ అర్థం చేసుకోవాలి.

గురుకీ మౌజ్ రహో తుమ్ ధార్ । గురుకీ రజా సంభాలో యార్ ।
నహీఁతూ మాన్‌తా మతి మంద్ । ఇసీసే భాగ్‌తా దుఃఖ్ ద్వంద్వ ॥

అతనికి గురువు లభించలేదు. అతని ఊహకు సరైన, దృఢమైన నెలవు దొరకలేదు. తనవాదనే వినిపిస్తాడు. తనమొండి పట్టుదలను వదలిపెట్టడు. దయాలుని భక్తుల స్థితి ఇందుకు విరుద్ధంగా ఉంటుంది. వారు కోమల హృదయులై ఉంటారు. గురువు ఇచ్ఛను గౌరవిస్తారు. అహంకారంతో ఉండాలనుకోరు. వారి దృష్టి ఎప్పుడూ గురువు వైపే ప్రసరిస్తుంది. ఆ కేంద్రం నుండి అనుక్షణం వారికి శాంతి, ప్రేమ, సుఖానందాలు లభిస్తాయి. కాలమతంలో ఉన్న వారి భాగ్యంలో ధక్కాముక్కీలు ఎదురు దెబ్బలే ఉంటాయి. ఎందుకంటే కాలుని అసలు స్వరూపాలైన అహంకారం, కఠినత్వం వీరిలో ఉన్నాయి. ఈ కారణంగా వీరిలో కఠోరత్వం ఉంది. ఆ కఠోరత్వం సదా మూర్ఖం, మొండితనం అనే బురదగుంటలో పడదోస్తుంటుంది. వీరిలో దూరదృష్టి, వివేకం రాదు. వీరు దూరదృష్టి కలవారు కాదు. సమయం ఎలా ఉంటే అలా సమయానుకూలంగా మారుతుంటారు. సమయం మారుతూ ఉంటుందని అర్థం చేసుకోరు.

సుబహ హోతీ హై శామ్ హోతీ హై ।
ఉమ్ర్ యోఁ హీ తమామ్ హోతీ హై ॥

ప్రపంచంలోని మతాలన్నీ కాలమతాలే అనబడతాయి. ఎందుకంటే అన్నిటిలోనూ మనోమతం యొక్క గుప్తరహస్యం ఉంది. దయాల్ మతంలో ఈ మనోమతం మరణిస్తుంది. మనసు యొక్క జీవనం ఉండదు. కాని గురువు జీవనం పనిచేస్తుంటుంది. ఇలాంటి శిష్యుని తలపై పర్వతం కూలినా అతడు గురువునామాన్ని స్మరిస్తుంటాడే తప్ప కొంచెం కూడా చలించడు. చింతించడు. మరి ఈ విపత్తు నుండి రక్షింపబడడానికి ఉపాయం ఏమిటి? గురుమతం ఎలా వస్తుంది? మనోమతం నుండి విముక్తి ఎలా లభిస్తుంది? దీనికి సంక్షిప్తంగా జవాబు ఇది.

ధ్యాన మూలం గురుమూర్తి, పూజా మూలం గురు పదం
మంత్ర మూలం గురోర్వాక్యం, మోక్ష మూలం గురు కృప

నాలుగవపదంలో నివసిస్తూ, సదా అశబ్ద గతిలో లీనమై ఉండే పూర్ణ పురుషునితో సంబంధం పెంచుకోండి!

* * *

# రెండవ ప్రకరణం

## గురు మహత్మ్యం

1. సృష్టిలో ప్రతి వ్యాధికీ చికిత్స ఉంది. ఎవరిపైనైనా సంశయాలు, భ్రమల భూతం సవారీ చేస్తే దానికి కూడా చికిత్స ఉంది కానీ ఈ భూతం సులభంగా వదలదు. మనిషికి ఓ వ్యాధి సోకిందనుకుందాం. తనకు రోగం ఉందని అతనికి తెలిసింది. రోగంతోపాటు దానినుండి విముక్తిపొందాలనే ఆలోచన కూడా అతనిలో దృఢపడింది. నిపుణుడైన వైద్యుడు కూడా లభించాడు. అప్పుడు ఆ వైద్యుడిచ్చే ఔషధాలు ఉపయోగించి, ఆయన సలహాలననుసరించి నడుచుకుంటేనే రోగం నుండి విముక్తి పొందగలడు. కానీ దీనికి విరుద్ధమైన మరో రోగం ఉంది. రోగికి రోగం సంక్రమించిందని తెలిసింది. ఆ వ్యాధి నుండి విముక్తి పొందాలనే ఆలోచనా కలిగింది. నిపుణుడైన వైద్యుడూ లభించాడు. కానీ ఈ వైద్యుని సలహా, ఉపాయం పాటించి చికిత్స చేయించుకోకుంటే, అతని సలహాలు పాటించకుంటే రోగం తగ్గటం అసాధ్యం.

2. గురువు, అంతఃకరణం, శాస్త్రం ఈ మూడు కలిసినప్పుడు శాస్త్రం తన రహస్యాన్ని అందిస్తుందని శాస్త్రం చెబుతుంది. ఈ మూడింటిలో ఏ ఒక్కటి లోపించినా రహస్యం పొందటం కఠినమవుతుంది. మనిషిలో జిజ్ఞాస ఉండి, శాస్త్రాలను అధ్యయం చేయాలనే ఆసక్తి ఉన్నా గురువు దొరకకపోతే మిగతా రెండు అంశాలూ నిరర్థకమవుతాయి.

3. అన్నిటికంటే అధికంగా గురువుకు ప్రాధాన్యమిస్తుంది రాధాస్వామి మతం. గురువుగారి ఆజ్ఞాపాలన చేయటం, ఆయనకు అనుకూలంగా ఉండటం అవసరం. ఇదే ఆయనతో కలుపుతుంది. శాస్త్రమంటే మరేమిటో కాదు. గురువచనాలే! గురువు మరియు శాస్త్రం రెండూ కలిస్తే వచనాలు మనిషి అంతరంలోకి ప్రవేశిస్తాయి. అవి అతనిపై ప్రభావం చూపకుండా ఉండలేవు.

4. ప్రపంచమే ఒక రోగి అనటంలో సందేహం లేదు. రోగం పేరు ప్రపంచం. ప్రపంచం అంటే మరేదో వస్తువు కాదు. భ్రమ, సంశయం, అనుమానం ఆలోచనల పేరే ప్రపంచం. ప్రాపంచిక సందేహాలు, ఆకర్షణలు, చెడు అలవాట్లు నిండి ఉన్న వ్యక్తే రోగి. ఇతడు ఎంతగా గురుముఖుడైన, నిజమైన వైద్యుని దగ్గరికి వెళ్ళినా ఇతడు తన అలవాట్లను వదలడానికి సిద్ధం కానప్పుడు గురువు మాత్రం ఏం చేయగలడు.? అతని దోషం ఏముంది? ఇతడు ఔషధం తీసుకుంటున్నా తీసుకొననట్లే. వచనాలను విన్నా విననట్లే! అందుకే అతనికి లాభం ఎలా కలుగుతుంది?

**గురు బిచారా క్యా కరే, జో హృదయ భయా కఠోర్ ।**
**నౌ నేజే పానీ చఢా , తవ్రూ న భీజీ కోర్ ॥**

ఓ శిల లక్ష సంవత్సరాలు నీళ్ళలో పడి ఉన్నా దాని లోపలికి నీళ్ళు ప్రవేశించవు. ఇక దానిలో మృదుత్వం ఎట్లా వస్తుంది? రాదు. గురుశిష్యుల సంబంధం కలకండ, నీళ్ళ వంటిది. కలకండను నీళ్ళలో వేస్తే అది కరిగి నీటి రూపంలోకి మారినట్లే సేవకుడు స్వామితో కలసిపోతాడు. అతని భావాలకు, విచారాలకు తన అంతరంలో స్థానం ఇస్తూ ఇతడు స్వామియొక్క శీల స్వభావాలను స్వంతం చేసుకుంటాడు. కానీ ఇక్కడి శిష్యుని స్థితి తారుమారుగా ఉంది. అతను ఎప్పుడు చూసినా 'కోడికి ఒకే కాలు'. సామెతలోవలె సూత్రాలు వల్లె వేస్తుంటాడు. గురువు చెప్పిన దానిని ఇతడు మరొకలా అర్థం చేసుకున్నాడు. ఇలాంటి గురు శిష్యుల కలయిక కలయిక అనిపించుకోదు. శిష్యుడు గురువుకి దగ్గర్లోనే ఉంటున్నా వేలాది క్రోసుల దూరంలో ఉన్నట్లే లెక్క.

జల్ పత్థర్ సమ లేఖా కర్తా । జల్ మిశ్రీ సమ మేల్ న కర్తా ॥

5. హృదయమనే పాత్ర భ్రమలతో సందేహాలతో నిండి ఉంటే అందులో ఇతర వస్తువులను ఎలా నింపగలం? అతడు ఆపాత్రను ఖాళీచేయడు. గురువు తన ఆలోచనావిచారాలను శిష్యుని హృదయంలో ప్రవేశపెడదామంటే చోటే దొరకదు.

సేవక్ స్వామి ఏక్ మతి, జో మతి మే మతి మిల్ జాయ్ ।
చతురాయీ రీఝే నహీం, నిరఖే మన్ కీ భాయ్ ॥

ఈ వ్యక్తి తనను తాను గురువుకంటే అధిక జ్ఞానవంతుడనని అనుకుంటున్నాడు. తన బుద్ధి ఎదుట గురువు బుద్ధి విలువ లేనిదనుకుంటాడు. గురువు సత్యమైనమాట చెప్పినా వాటిని అబద్ధమని నిరూపించాలను కుంటాడు. ఇటువంటి కఠోర హృదయుడైన అపరాధి సత్యమైన మాటలను అంగీకరించడానికి ఇష్టపడడు. ఇలాంటి వ్యక్తి మాటలను పూర్వీ భాషలో గల్ధిటారీ అంటారు. న్యాయస్థానం అత్యంత సాధారణమైన శిక్ష విధిస్తుంది. న్యాయస్థానం నుండి, ప్రకృతి నుండి - రెండింటి వలనా శిక్ష పొందటం తప్ప తనను సరి చేసుకునేందుకు ఇతనికి ప్రకృతిలో మరో ఉపాయమేదీ కనిపించదు. ఇలాంటి వ్యక్తిని 'అసాధ్యరోగి' అంటారు.

6. సృష్టిలో ప్రతి ఒక్క వస్తువుకూ ఒక స్థానం నియమించబడి ఉంది. అంతెందుకు? మనం ఇళ్ళలో నీళ్ళు ఒక చోట పెడతాం. పిండిని ఉంచడానికి మరో చోటు కేటాయిస్తాం. మలమూత్ర విసర్జనకు మరో ప్రదేశం ఏర్పాటు చేసి ఉంచుతాం. ఎక్కడి నుండి ఏ వస్తువును తీసుకోవాలో, ఎక్కడికి ఏపని కోసం వెళ్ళాలో ముందుగా నిర్ణయించినట్లే చేస్తుంటాం. ఇదేవిధంగా గురువు వ్యక్తిత్వం ఏదో ఒక ప్రత్యేక లక్ష్యం కోసం ఏర్పాటు చేయబడి ఉంది. ఆ విశేషం యొక్క ప్రాధాన్యత ఏమిటంటే మనిషి ఎక్కడైనా దొంగగా, మోసగాడుగా ఉన్నా గురువు సన్నిధికి వచ్చాక ఆ దుర్లక్షణాలను వదిలిపెట్టాలి. అప్పుడే అతని కార్యం నెరవేరుతుంది. లేకుంటే అతడు తరించడం అసంభవమవుతుంది.

7. గురువు అంటే శరణమిచ్చే, రక్షణ నిచ్చే స్థానమని అజ్ఞానులకు తెలియదు. గురువు ఎవరి గుట్టునూ రట్టు చేయడు. ఎవరి భాండాన్నీ బద్దలు గొట్టడు. శరణమిచ్చే తనచేతిని ముడుచుకోడు. శరణు దొరికితే గురువు వద్దే దొరుకుతుంది. శరణాగత ధనమును ఈశ్వరుడు కూడా ఎవరికీ ఇవ్వజాలడు. ఈశ్వరుడు అంటేనే ఒక విధానం, నియమం యొక్క పేరు. నియమం ఎవరి పక్షమూ వహించదు. అందుకే ఈశ్వరుని శరణు వేడటం ఎలా ఉంటుందంటే అపరాధంచేసి న్యాయస్థానాన్ని శరణువేడినట్లు ఉంటుంది. న్యాయస్థానంలో

న్యాయం దొరుకుతుంది. అపరాధాన్ని అంగీకరిస్తే శిక్ష కొంతవరకు తగ్గుతుంది. న్యాయస్థానం శిక్షను కొంత తగ్గిస్తుందే తప్ప శిక్షించకుండా వదిలిపెట్టదు. గురువు శరణమిస్తాడు. తన శరణులోకి వచ్చిన వారి ఆపదను తన తల పైకి ఎత్తుకుంటాడు. ఇలా శరణాగతి వేడిన వ్యక్తి అపరాధాలు నశిస్తాయి. అతను రక్షింపబడతాడు. గురువు అపరాధాలను ఎంచే వాడు గురువు శరణంలోకి రాలేదని స్పష్టంగా నిర్ధారణ అవుతోంది. అప్పుడు తన శిక్ష తానే అనుభవించాల్సి వస్తోంది. ఇది కొంత మందికే అర్థమయ్యే రహస్యం. ఒక్కసారి అర్థమైతే ఇక అడుగడుగునా అతనికి గురువుదయ అనుభవానికి వస్తూనే ఉంటుంది. ఇది ప్రతిరోజూ అతని విశ్వాసాన్ని దృఢతరం చేస్తూ పరిపూర్ణంగా గురువుకు శరణాగతుని చేస్తుంది. గురువు శిష్యుణ్ణి తనలాగే చేస్తాడు. తనవాడిగా చేసుకుంటాడు. ఇది కృప, శరణాగతాల సత్యమైన మార్గం.

8. వచ్చిన శరణాగతుడు ఎంత వరకు తన విచారాలలో దృఢంగా ఉన్నాడు అనేది ప్రశ్న. ఒకవేళ అతనికి దృఢవిశ్వాసం ఉంటే అతని కోసం అతని గురువు మొదటనుండీ శిలువను ఎక్కే ఉన్నాడు. ఇతని సకల పాపభారం గురువు తలపైన ఉంది. గురువు ఇలా లేకుంటే అతడు అసలైన గురువుకాడు. అతనిని గురువనటమే తప్పు అవుతుంది.

కబీర్ సాహెబ్ వాణి ఇలా ఉంది.

> హరహి-శిష్య ధన్, రోగ న హరహీ ।
> సో గురు ఘోర్, నరక్ మే పడహీ ॥

9. అన్ని అంశాలూ సేవకుని హృదయనైర్మల్యం మీద ఆధారపడి ఉన్నాయి. కేవలం ధనం ఇవ్వటం వలన సేవకుడు సేవకుడు కాదు. గురువు గురువుకాడు. ఇది ప్రేమ క్రమాన్ని పటిష్టంగా ఉంచడానికి ప్రారంభిక శ్రేణి మాత్రమే! సేవకుని అనగా శిష్యుని తనువు, మనసు, ధనం అన్నీ గురువుకి అర్పణం అవుతాయి, కావాలి. ఈ మూడూ పూర్ణ రూపేణ అర్పణం కానంతవరకు సేవకుడు సేవకుడు కాడు. స్వామి స్వామి కాడు.

10. గురువు ఈ సేవకుని తనువు, మనసు, ధనాదులను తనకోసం తీసుకుంటాడా? లేదు. ఇవ్వటంలో సేవకుడు కొంత వెనుకాడవచ్చు. స్వార్థం కలిగి ఉండవచ్చు గానీ గురువుకు అది లేదు. ఆయన తన స్వార్థం కోసం తీసుకోడు. ప్రకృతిలో సేవకుని పై కృప చూపడానికి కావలసిన సామగ్రి ఉత్పన్నం కావాలనే ఆశయంతోనే తీసుకుంటాడు. అంతే తప్ప ఆయన వ్యక్తిగత స్వార్థం ఏ మాత్రం ఉండదు.

శిష్య కో ఐసా చాహియే, గురు కో సర్బస్ దేయ్ ।
గురు కో ఐసా చాహియే, శిష్ సే కఛు న లేయ్ ॥

గురువు నిస్వార్థుడై ఉంటాడు. అతను చేసే ఏ పనిలోనూ స్వలాభం, స్వార్థం ఉండవు. అలాంటప్పుడు శిష్యుని తనువు, మనసు, ధనం ఎలా తీసుకుంటాడు? శిష్యుడు తనువు, మనసు, ధనం ఇస్తాడు. ఇందులో అతని ప్రయోజనం ఉంటుంది. గురువు ఏదో ఒక నిస్వార్థ కార్యం చేస్తుంటే శిష్యుడు కేవలం గురువును ప్రసన్నం చేసుకునేందుకు ఆ నిస్వార్థ కార్యంలో భాగం పంచుకునేందుకు సిద్ధమవుతాడు. దీని వలన గురువును సంతోషింపచేయవచ్చు ననుకుంటాడు. ఇందులోనూ శిష్యుని స్వార్థం ఉంది. గురువుకి ఏ స్వార్థమూ ఉండదు.

గురు నహీఁ భూఖా తేరే ధన్ కా । ఉన్ పే ధన్ హై భక్తి నామకా ॥
భూకే దూఖే కో ఖిల్‌వాయే । అవుర్ తేరా ఉపకార్ కరావేఁ ॥
గురు ప్రసన్న తూ కర్‌తా రాజీ । కాల కర్మ కీ చలే న బాజీ ॥

నిజమైన గురువు తన స్వార్థమనే దోషానికి దూరంగా ఉంటాడు. శిష్యుడు సత్యమైన శిష్యుడైతే గురువు ఈ విషయం గురించి క్షుణ్ణంగా అర్థం చేసుకుంటాడు. ఇచ్చి పుచ్చుకునే సంబంధం కేవలం ఇంతవరకే! దీనికి విభిన్నమైన దశ ఉందని గమనించినప్పుడు స్వార్థుడైన గురువు యొక్క శరణు వదలిపెట్టి నిస్వార్థ ఆప్త పురుషుడైన గురువు దగ్గరికి వెళ్ళు. లేకుంటే మోసంలో చిక్కుకుంటావు. లక్ష్యానికి చేరటం కష్టమవుతుంది.

తరువర్ ఫలే న ఆప్ కో, నదీ న అఛవే నీర్ ।
పరమారథ కే కారనే, సంతన్ ధరా శరీర్ ॥

తరువర్ సర్‌వర్ సంత్ జన్, చౌథే బర్‌సే మేహ ।
పరమారథ కే కారనే, చారోఁ ధారేఁ దేహ ॥

పారస్ మే అవుర్ సంత్ మే, యహీ అంతరో జాన్ ।
వహ లోహా కంచన్ కరే, యహ కర్ లే ఆప్ సమాన్ ॥

ఈ సందర్భంలో మూర్ఖులు, మోసగాళ్ళయిన నామమాత్రపు సేవకుల కోసం ఇలాంటి వచనాలు చెప్పబడతాయి.

# మూడవ ప్రకరణం

## వేదాంతం - రాధాస్వామి మతం

1. వేదాంతం - వేదం యొక్క అంతం. రాధాస్వామి మతం ఆది అంత్యాల మతం.

2. కాలుని యొక్క మతం వేదాంతం. దయాళుని యొక్క మతం రాధాస్వామి మతం.

3. కాలుని మతం - కాల మతం అంటే భూత, వర్తమాన సమయానుసారం ఆధ్యాత్మిక భావనలను పంచడంలో సహాయపడేది.దయాలుని మతంలో కేవలం ఆధ్యాత్మిక లయ స్థితితో సంబంధం ఏర్పర్చుకోవటం జరుగుతుంది. ఇది ఒక రకంగా సర్వవ్యాపక తత్వం.

4. వేదాంతంలో 'బ్రహ్మ'ను ఇష్టునిగా, ఆదర్శంగా సంకల్పం ద్వారా భావించటం జరుగుతుంది. రాధాస్వామి మతంలో కేవలం గురువు - ఇష్ట్-ఆదర్శంతో సంబంధం ఉంటుంది.

5. పెరుగుతూ, ఆలోచిస్తూ ఉండేదానితో సంబంధం కలిగి ఉన్నది బ్రహ్మ. బ్రహ్మ పదానికి పెరిగేదీ, ఆలోచించేదీ అని అర్థం. బ్రహ = పెరగటం, మననం ఆలోచించటం. పేరును బట్టే అది నిర్వహించే కార్యం ఉంటుంది. ఈ దృష్టితో వేదాంతం ప్రయత్న మార్గం. పెరిగి ఆలోచించటంలో ప్రయత్నం చేసే అవసరం ఉండదు. అందుకే అది కాలమతం అనబడింది.

6. రాధాస్వామి మతంలో ఆదర్శం 'ఇష్టదైవం' గురువే! 'గురు'కి ధాతువు 'గ్రి' శబ్దం. వచనం ద్వారా మేల్కొల్పటమని దీని అర్థం. సంకేతం చేయటం జరిగింది. ఇంతే చాలు. అందుకే ఇది దయ, కృపల మార్గం. దయా మార్గం కావటం వలన దయాళ మతం అనబడింది.

7. 'బ్రహ్మ' మరియు 'గురు' అనే పదాల అర్థాన్ని, వాస్తవాన్ని అర్థం చేసుకొనండి. సంస్కృత పదకోశాన్ని చూసి ముందుగా మిమ్మల్ని మీరు సంతుష్టిపరచుకొనండి. అంతకంటే ముందు వాటి అర్థం మీకు బోధపడదు.

8. ఇలా ప్రయత్నం, దయ అనే రెండు పదాల గురించీ శ్రద్ధగా ఆలోచించండి. మీకు దానంతటదే అంతరంలో బోధపడుతుంది.

9. 'చతుస్సాధన'తో సంబంధం కలిగిన వారే వేదాంతానికి అర్హులు. 'చతుస్సాధన' లంటే శమం, దమం, షట్ సంపత్తి, ముముక్షుత అనేనాలుగు సాధనలు. మొదట్లో నాలుగు రకాల సాధనలు చేయండి. తరువాత వేదాంత గ్రంథాలను చదవండి. ప్రయత్నమార్గంలో మీకు సాఫల్యత లభిస్తుంది. రాధాస్వామి మతంలో పంచశబ్దం అనగా ఐదునామాల సాధన. దీనిని 'పంచసాధనామార్గం' అంటారు.

10. ప్రయత్నమార్గంలో ప్రవేశించటం వలన తురియ స్థితి లేదా నాల్గవ పదం యొక్క విశ్వాసం దృఢమవుతుంది. దయామార్గంపై నడవటం వలన నాల్గవ పదమే గాక ఐదవపదంలో ప్రవేశించే అవకాశం లభిస్తుంది.

11. వేదాంత మతంలో ప్రయత్నం ఉంది. పరిశ్రమ ఉంది. రాధాస్వామి మతంలో దయ ఉంది. కృప ఉంది. రెండింటి మధ్య ఉన్న భేదం ఇదే!

12. బ్రహ్మను ఇష్టునిగా ధారణ చేయటంలో లేదా ఇందులో ప్రవేశించడానికి కేవలం దయ కృపను ప్రాప్తింపచేసుకోవటం అవసరం.

13. వేదాంతం జ్ఞానయోగం. దాని సంబంధం బుద్ధి యొక్క ఆలోచనా విచారాలపై ఆధారపడి ఉంటుంది. రాధాస్వామి మతం సహజయోగం. ఇందులో సులభంగా పని నెరవేరుతుంది.

14. జ్ఞానయోగం మధ్యమార్గం. మనోమయ, విజ్ఞానమయ కోశాలపై ఏకాగ్రం చేసేవారే దీనికి అర్హులు. రాధాస్వామి మతం సహజయోగం కావటం వలన సురత్‌తో సంబంధం ఉంటుంది. దీని సామ్యం అనందమయ కోశంతో ఉంటుంది. ఇది ప్రపంచంలో అన్నిటికంటే ఉన్నతమైన మార్గం.

15. వేదాంతం కింది స్థాయి మార్గమై ఉంది. రాధాస్వామి మతం దీనికంటే ఉన్నతమైన మార్గం. గురువు గారి సత్సంగంలో ప్రవేశించనివారు ఈ మాటలను అతికష్టంగా అర్థం చేసుకుంటారు. అర్థం అయితే ఇక స్థిరంగా ఉంటారు. ఈ విషయం సత్సంగంలో చిటికె వేసినంత సులభంగా బోధించబడుతుంది.

16. మూడు ప్రకారాల దేహాలున్నాయి. అవి స్థూల సూక్ష్మ కారణ శరీరాలు. కర్మకాండలు అచరించే వారు స్థూల దేహం ప్రాణులు వీరు దేహంతో సంబంధం కలిగి ఉంటారు. జ్ఞానకాండలాచరించేవారు సూక్ష్మదేహులైన ప్రాణులు. వీరు బుద్ధితో, మనసుతో సంబంధం కలిగి ఉంటారు. ఉపాసనా కాండకు చెందిన వారు శిఖాస్థానప్రాణులు. వీరి సంబంధం కారణదేహంతో ఉంది. స్థూల దేహం కిందుగా ఉంటే సూక్ష్మదేహం మధ్యలో ఉంది. కారణ శరీరం అన్నిటికంటే పై స్థానంలో ఉంది.

17. దేహం, మనసు ఆత్మ - ఇవి మూడు. దేహంతో సంబంధం పెంచుకున్న మనిషి చాలా వరకు దేహంలోనే ఉంటాడు. బుద్ధికి సంబంధించిన మనిషి బుద్ధి, మనసులల్లో ఉంటాడు. ఆత్మతో సంబంధం కలిగిన మనిషి సురత్ లోపల ఉంటాడు.

18. ఉపాసనాకాండ శిఖరస్థానంలో ఉండగా జ్ఞానకాండ, కర్మకాండ దానికి కింది భాగాల్లో ఉన్నాయి. రాధాస్వామి మతంలో ఆ స్థానం నుండే శిక్షణా క్రమం ప్రారంభమవుతుంది.

19. కర్మకాండలో కాళ్ళు, చేతులు, జ్ఞానేంద్రియాలతో కర్మ చేస్తుంటాం. జ్ఞాన కాండలో బుద్ధి, మననులతో పనిచేయించుకోవాల్సి ఉంటుంది. ఉపాసనాకాండలో కేవలం ఉహ పైనే, విచారంపైనే ఏకాగ్రత చేసే ఆవశ్యకత ఉంది. ఈ మూడింటిలో తేడాలున్నాయి.

20. సంస్కృత ధాతువు 'క్రీ'తోకర్మపదం జనించింది. కర్మ అంటే చేయటమని అర్థం. ఇంద్రియాల సమూహంతో దీనికి సంబంధం ఉంది.

జ్ఞానం - సంస్కృత ధాతువు 'జ్ఞా' (అనగా తెలుసుకోవటం) నుండి వెలువడింది. దీనికి బుద్ధి, మనసులతో సంబంధం ఉంటుంది. ఉపాసన సంస్కృత ధాతువు. ఉప=దగ్గర, సమీపం; ఆసన=కూర్చోవటం. ఉపాసన అనగా కేవలం సమీపంలో కూర్చోవటమే! ఇంత కంటే మరేం లేదు.

21. కర్మ చేయటంలో ప్రయత్నం, పరిశ్రమ రెండూ ఉంటాయి. ఆలోచించి విచారించటంలో కూడా పరిశ్రమ ఉంది. ఒక స్థానంలో కూర్చుని ఉండటంలో అధిక సదుపాయం ఉంటుంది. ఇందులో పరిశ్రమ, ప్రయత్నాలు లేవు.

22. ఈ కారణం వలననే కర్మకాండ స్థాయి కిందుగా, జ్ఞానకాండ మధ్యలో ఉపాసనా కాండ 'పై మార్గానిదై' ఉంది. మూడు దేహాల స్థితులపై విచారించి చూడటం వలన ఈ విషయం స్పష్టంగా, దర్పణంలో వలె సుబోధకమవుతుంది. ఇక వేదాంతం, రాధాస్వామి మతం ఆపేక్షిక స్థాయిని అర్థం చేసుకోవడంలో కష్టం కలుగదు. శాబ్దిక వాద వివాదాల్లో పడితే వాస్తవం నుండి కోసుల దూరంలో ఉంటావు. నీకు మేం బోధించటం నిరర్థకమవుతుంది.

23. స్థూలదేహంలో తమ ఏకాగ్రత నిలిపే వారు హఠయోగులు లేదా ప్రాణయోగులు. అన్నమయ కోశం, ప్రాణమయ కోశం, రెండూ స్థూల దేహంలోవి. సూక్ష్మ దేహంలో తమ ఏకాగ్రత నిలిపే వారు మానసిక యోగులు లేక జ్ఞానయోగులు. మనోమయకోశం, విజ్ఞానమయ కోశం రెండూ సూక్ష్మ దేహం లోపల ఉంటాయి.

కారణ దేహంలో ఏకాగ్రత నిలుపుకునే వారు ఆనందయోగులు అనబడతారు. ఆనందమయ కోశం కారణదేహంలో ఉంది.

24. కర్మకాండలకు చెందిన వారి ధ్యేయం సాఫల్యతను పొందటం ! జ్ఞాన కాండకు చెందిన వారి ధ్యేయం బుద్ధి లేదా జ్ఞానప్రాప్తి పొందటం ! ఆనంద ప్రాప్తిని పొందటమే ఉపాసన కాండకు చెందిన వారి ధ్యేయం.

25. మనిషికి ఆనందం లభిస్తే అతని బుద్ధి, ఇంద్రియాలు తమకు తాముగా సరిఅవుతాయి. అందుకే సంతోషం ప్రాప్తించినవారు తప్పనిసరిగా సఫలురు, బుద్ధిమంతులు అవుతారు. ఎందుకంటే బుద్ధి ఇంద్రియాలు రెండూ సంతోషానందాల ఆధీనంలో ఉన్నాయి శిఖాస్థానాన్ని చేజిక్కించుకుంటే దేహమంతా చేతికందినట్లే. ఈ దృష్టితో రాధాస్వామి మతం యొక్క గమ్యం లభించింది. పరిశ్రమ లేకుండానే బుద్ధి, ఇంద్రియాల జ్ఞానం తనకు తాను గానే లభించింది.

26. సంతోషం ఉంటే అన్నీ ఉన్నట్లే. సంతోషం లేకుంటే ఏమీ లేనట్లే! ప్రసన్న చిత్తుల బుద్ధి, ఇంద్రియాలు నిలకడగా ఉంటాయి. అప్రసన్న చిత్తం గలవారి బుద్ధి, ఇంద్రియాలు నిలకడగా, స్థిరంగా ఉండజాలవు. అందుకే రాధాస్వామి మత శిక్షణ అన్నిటికంటే శ్రేష్ఠమై, ఉన్నతమై ఉంది. ప్రపంచం దీనిని అర్థం చేసుకున్నా, చేసుకోకపోయినా ఫరవా లేదు. నేను అర్థం చేసుకున్నట్లే మీరు ఆలోచించి అర్థం చేసుకుంటే వాస్తవం సులభంగా అవగతమవుతుంది. మనిషి పక్షపాతం లేకుండా న్యాయప్రియుడైన వాడైతే, ఇప్పటిదాకా (హఠధర్మి) మూఢనమ్మకం గలవాడు గానో, దురభిమానిగానో కాకుంటే అది తప్పని సరిగా అర్థమవుతుంది. ఒకవేళ పక్షపాతి అయితే అతని బుద్ధే సరిగ్గా లేదు. గనుక అతడెలా అర్థం చేసుకోగలడు? ఇది సరైన రీతిలో ఉండే రహస్యం సంతోషంలోనే ఉంది.

27. వేదాంత మతం రాధాస్వామి మతాల మధ్య ఉన్న తేడా వివరించటం జరిగింది. ఈ మార్గంలో అసలైన సాఫల్యం లభించాలంటే గురుభక్తి ఉండటం అవసరం. గురుభక్తి తప్ప మరేమీ అవసరం లేదు.

28. గురుభక్తి అంటే హృదయంలోపల గురువుపట్ల ప్రేమ, ఏకత్వభావం, సహానుభూతి ఉత్పన్నం చేసుకోవాలి. ఇది సాంగత్యంతో ఉపాసనతో ప్రాప్తిస్తుంది. ఈ స్థితి కలిగాక ఇక ఆ వ్యక్తి మస్తిష్కంలోపల గురుస్వరూపం తనకు తానుగా సాక్షాత్కరిస్తుంది. అది అభ్యాసికుని సురత్‌ను ఆకర్షించుకుని ధుర్ పదం దాకా చేరుస్తుంది.

29. ఆదర్శం అనగా ఇష్టదైవం. ఆయన సదా నీ ఉన్నతికి కారణం అవుతాడు. గనుక అతనితో సంబంధం పెంచుకో! దాని ప్రభావం నీ హృదయం పై ప్రతిబింబిస్తుంది. ఇలా ప్రేమించే భక్తుడు ఎప్పుడూ, ఏ పరిస్థితిలోనూ కింది శ్రేణులలో ఉండటం అసంభవం. అతడు తన గురువుస్థానానికి సమీపంగా వస్తాడు.

30. ఈ ప్రేమ, సానుభూతి, ఏకత్వ భావం ద్వారా కొద్ది రోజుల తరువాత నీటికీ - చేపకూ, బిడ్డకూ-తల్లికీ, పూవుకూ తుమ్మెదకూ, చంద్రునికీ చకోరానికీ ఉన్నటువంటి ప్రేమానుబంధమే నీకు నీ గురువుతో ఏర్పడుతుంది. ఇదే భక్తి. ఈ భక్తే నీ పనిని నిర్వహించేదిగా తయారవుతుంది.

31. భక్తి ప్రదర్శన కోసం గాకుండా అంతరంలో పుట్టినదై ఉంటే అవశ్యం పని నెరవేరుతుంది.

32. గురువు తో నిమిత్తం లేకుండా బలవంతంగా శబ్దసాధన చేసే వారిలో లోపం ఉంది. గురు స్వరూపం సాక్షాత్కరించటం వల్లనే అసలైన శబ్ద ద్వారం తెరుచుకుంటుంది. గురువు తనకు తానుగా సులభంగా, అనహదనాదం వినిపిస్తూ ధృవపద నివాసిగా నిన్ను చేస్తాడు.

33. "కర్తా ఉస్తాద్ న కర్తా శాగిర్ద్". గురువు లేక భగవంతుని కృపను ప్రాప్తించు కోవటమే నిజమైన కృతజ్ఞతను చెప్పటం అవుతుంది. నీ జీవనం గురురూపమై పోతుంది. సమస్త సమస్యలు తమకు తాముగా పరిష్కరించబడతాయి. గురు రూపం నీ జీవనంగా ఏర్పడకుంటే ప్రాపంచిక దుఃఖాలు దూరం కాజాలవు.

34. విద్యను ప్రాప్తింపచేసుకో అర్థం చేసుకో. గ్రహించుకో. తరువాత కృపను పొందటానికి ప్రయత్నించు. ఆచరించు. ఈ సాధారణ సాధన వలన మార్గం తనకు తానుగా పరిష్కారమవుతుంది. నీలో ఏదో పరివర్తన వస్తూ ఉందని ఎవరూ చెప్పకున్నా నీకు అర్థమైపోతుంది.

35. దర్శనశాస్త్రం (ఫిలాసఫీ) యొక్క ఎండిన ఎముకలను కుక్కవై నమలకు. ప్రేమ అనే అమృతపానం చేయి. విద్యను ఉపయోగించుకోకుంటే, ఆచరించకుంటే అది వ్యర్థమవుతుంది. ఇది ఆచరణమార్గం. మీ లోపల సహజ వృత్తి రావటమే సహజయోగం. రాధాస్వామి మతంలో చేరటం వలన దీనిని ప్రాప్తించుకోవటం సులభమవుతుంది. ఈ సహజవృత్తి అన్నిటికంటే శ్రేష్ఠమైనది.

36. శ్రీమద్భగవద్గీతలో ఇలా ఉంది:

**ఉత్తమా సహజా వృత్తి మధ్యమా ధ్యాన ధారణా ।**
**అధమా మూర్తి పూజశ్చ తీర్థో అథమాధమా ॥**

దీని అర్థం స్పష్టంగా బోధపడుతున్నది.

సహజవృత్తి అన్నింటి కంటే శ్రేష్ఠమైనది. దీనికి కిందుగా ధ్యాన ధారణ ఉంది. మూర్తి పూజ, విగ్రహారాధన అథముల మార్గం. తీర్థ స్థలాలకు వెళ్ళి వచ్చేవారు అథములలో అథములు.

37. నా యీ సంకేతాలను శ్రద్ధగా చదివి, సారబచనం రాధాస్వామి నజమ్‌లోని ఎనిమిదవ వచనం (మహిమ సతగురు)లోని 17వ శబ్దాన్ని అధ్యయనం చేయండి. దీని వలన మీకు లాభం కలుగుతుంది.,

* * *

## నాలుగవ ప్రకరణం

# శబ్ద మహిమ

1. ఆకులకు నీరందించటం వలన చెట్టు ఎండిపోతుంది. మూలవేరుకు నీళ్ళు అందిస్తేనే అది పచ్చగా కళకళలాడుతుంటుంది.

2. చెట్ల ఆకులను పట్టుకుంటే చెట్టు ఏనాటికీ చేతి కందదు. మూలవేరును పట్టుకుంటే సమస్త వృక్షం చేతికందుతుంది.

3. ప్రపంచం అనుకరణకే అనుకరణ. ఇందులో వాస్తవికత లేదు. అనుకరణ స్థాయిలోనే ఆగిపోయిన వారికి ఏమీ దొరకదు. అసలును అంటే వాస్తవాన్ని, సత్యాన్ని అందుకోగలిగిన వారికే అది లభిస్తుంది.

4. అందుకే సంతులు శబ్దం వైపే తమ సురత్‌ను ఏకాగ్రం చేశారు. ఎందుకంటే శబ్దమే అన్నిటికీ మూలం. శబ్దమే మూలవేరు. దీనినుండే సమస్త శాఖలు వెలువడ్డాయి. ఇందులోనే అన్నీ చిగురిస్తున్నాయి. పుష్పిస్తున్నాయి. ఫలిస్తున్నాయి. ప్రపంచంలో దృగ్గోచరమవుతున్నదంతా శబ్దమే!

5. శబ్దం-శిఖస్థానాన ఉంది. అది అన్నిటికీ ఆది. అన్ని తత్వాల సారం త్రిలోకీ ఈ శబ్దం ద్వారాయే ప్రగటమవుతుంది. సాక్షాత్కరిస్తుంది.

6. త్రిలోకీ అంటే మరేదో వస్తువుకాదు. పైన, మధ్యనా, కిందుగా సంభవిస్తున్న స్థితుల పేరే త్రిలోకీ. ఎవరిలో సత్వ, రజ, తమములు, జాగ్రత్త, స్వప్న, సుషుప్తులు ఉన్నాయో వారే త్రిలోకీకి చెందిన వారనవచ్చు. దేనిలో సృష్టి, స్థితి, ప్రళయాలు ఉంటాయో అది త్రిలోకీ.

7. ఈ మూడు స్థితులకు 'త్రిలోకీ'కి అతీతమైన వస్తువు లోకంలోఉందా? పరిశీలించు. నీ వేలునుంచి కాలి బొటనవేలు వరకు, మడమ నుండి శిఖ వరకు గమనించు. త్రిలోకీలో మూడింటి విభాగానికి అతీతంగా ఉన్నదేదీ లేదు.

8. ఈ త్రిలోకీ నీ శరీరంలో ఉంది. ఇందులో ప్రతి అంశంలోనూ మూడు - మూడు భాగాలు దృగ్గోచరమవుతున్నాయి. నీకు మూడు కళ్ళున్నాయి. మూడు చెవులున్నాయి. మూడుకాళ్ళున్నాయి. మూడు నాలుకలున్నాయి. రెండుకళ్ళ మధ్య మూడవ కన్నుంది. అదే తీస్రాతిల్. రెండుచేతుల నడుమ ఉన్న సుషుమ్నానాడి నీ మూడవచేయి. రెండు కాళ్ళమధ్య ఉన్న మేరు దండం సుషుమ్న నాడియొక్క సహాయంతో వచ్చింది. ఇది మూడవ కాలు. ప్రతిచోటా వస్తువుకు మూడు విభాగాలు కనిపిస్తాయి. ఉదాహరణకు నీ వేలు, చేయి, కాలు వీటన్నిటికీ మూడు భాగాలున్నాయన్న విషయం నీకు తెలుసు. చేయి, మూడు కాళ్ళ గురించే తెలియదు. అందుకే దీనిని కూడా పనిలో పనిగా వ్యాఖ్యానించడం జరుగుతోంది. దీని వలన త్రిలోకీ య్యొక్క విషయం మరింత బాగా బోధపడుతుంది.

9. నీ శరీరం లోపల త్రిలోకీయేగాక నాలుగవ పదం కూడా ఉంది. ఈ నాల్గవ పదం త్రిలోకికి అతీతంగా ఉంది.

10. నాలుగవ పదమే అధిష్టానం. ఆధారం. కూటస్థం. త్రిలోకీ నాల్గవ పదం శిఖరంపైని శబ్దం మొక్క ప్రాకట్యరూపమై ఉంది.

11. ఎక్కువగా వ్యాఖ్యానించవలసిన అవసరం లేదు. సత్ యొక్క ప్రాకట్యపు మూడు మూడు అంశాలు ప్రతిస్థాయిలోనూ కనిపిస్తున్నాయి. వీటి ఉత్పత్తి శబ్దం వల్లనే జరిగింది.

12. శబ్దాన్ని పలుకుతాం. పలకటం శబ్దం. శబ్ద ప్రాకట్యంలో అనగా శబ్ద సాక్షాత్కారంలో మూడు రూపాలు కనిపిస్తున్నాయి. పలకటం, వినటం, వినటం

లోని లక్ష్యం. శబ్దమే త్రిలోకీని సృజించిందని అందుకే చెప్పటం జరిగింది. జగత్తులో కన్పిస్తున్న అన్ని రూపాలూ శబ్దం యొక్క ప్రతిరూపాలే!

13. కాస్సేపు శ్రద్ధగా చూడు! విను!! శబ్దం వినా ఏ వస్తువైనా ఉందేమో గమనించు. ఆజ్ఞ, ఆజ్ఞను ఇచ్చేవాడు, ఆజ్ఞను పాటించేవాడు. మూడు - ముగ్గురూ శబ్ద స్వరూపమే! ఈశ్వరుడు, జీవుడు, ప్రకృతి మూడూ శబ్దమే! బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఎవరు? ఏమిటి? కేవలం శబ్దమే! దేశం, రాజు, ప్రజలు (ముగ్గురూ) మూడూ శబ్దమే.

14. శబ్దం వ్యక్తమయ్యే వస్తువు. ఈ సృష్టి అంతా శబ్దం ద్వారా ఉద్భవించింది. అందుకే ఎప్పుడైనా ఏ వస్తువునైనా సాక్షాత్కరింప చేసుకునే యత్నం చేస్తే అది శబ్దమే అవుతుంది. శబ్దం సహాయం లేకుంటే ఏ వస్తువు వాస్తకతనూ చెప్పలేం. వాస్తవాన్ని అర్థం చేసుకోలేం. దాని తత్వాన్ని చూపించలేం. అందుకే శబ్దం ఎక్కడ ఏ మాటనైనా, ఏ అంశాన్నైనా వెల్లడి చేసేదైతే దానికి కారణం కూడా శబ్దమే అవుతుంది. శబ్దమే ఉత్పత్తి కర్త. శబ్దంతోనే ఉత్పత్తి నియమం రుజువవుతోంది. శబ్దం ఏమిటి? ఎలాంటి వస్తువు? బ్రహ్మ. బ్రహ్మ ఏమిటి? శబ్దం. బ్రహ్మ యొక్క సాక్షాత్కారం కూడా శబ్దం వల్లనే జరుగుతుంది. ఏ మనిషైనా నోరు తెరవకుండా బ్రహ్మను గురించి శబ్ద జ్ఞానం కలిగించకుంటే బ్రహ్మ యొక్క రహస్యం ఎలా వ్యక్తమవుతుంది?

15. బ్రహ్మ, ఈశ్వరుడు, మాయ, జీవ, జంతు, వృక్ష, పశు, క్రిమికీటకాలు ఇవన్నీ ఏమిటి? కేవలం నామమే! నామం అంటే శబ్దం. అందుకే ఏ దృష్టి కోణంలో చూసినా అన్నీ శబ్దమేనని తెలుసుకుంటావు.

16. సంజ్ఞ ఏదైనా వస్తువును సూచిస్తుంది. నామంలో శబ్దం గాక ఇంకా ఏముంది? నామంలో ఉన్న వస్తువు శబ్దం. దేని సహాయంతో ఈ వస్తువును వెల్లడి చేసేందుకు యత్నం చేయబడుతున్నదో అది కూడా శబ్దమే.

17. సమస్త ప్రపంచాన్ని సృజించిన సృష్టికర్త శబ్దం. యావత్ లోకం ఇది ఆకాశంలో ఉండనీ, పాతాళంలో ఉండనీ పై నుండి కింది దాకా అంతా శబ్దమయమే!

18. ప్రతి వస్తువులోనూ వ్యాపించి ఉన్న ఈ శబ్దం ఆయా వస్తువుల కంటే వేరుగానూ ఉంది. ఉదాహరణకు నా వాక్కుల కాంతి నుండి నీలో విశేషమైన భావాలు ఉద్భవించాయి. విచిత్రమైన స్థితి ఏర్పడింది కానీ నా వచనాలు వేరుగానే ఉండిపోయాయి. పట్టులోకి రాలేదు. అందుకే అలఖ అగమ, అనామ, రాధాస్వామి నామం ఇవన్నీ శబ్దాలే! శబ్దం తప్ప వీటి వాస్తవికత

మరొకటేదీ లేదు. ఇదే ఆకాశం లేదా శూన్యస్థానం. అన్నిటిలోనూ ఇది కలిసిపోయి ఉంది. అన్నిటికీ అతీతంగానూ ఉంది.

19. ఈ శబ్దపు రహస్యాన్ని ఒకసారి ప్రయత్నించి అర్థం చేసుకో. అప్పుడు సంత్ మతం యొక్క వాస్తవికత అర్థమవుతుంది. సంతుల శిక్షణ శబ్దంపై ఆధారపడి ఉంది. శబ్దంలోని సూక్ష్మత్వాన్ని సంతులు తప్ప మరెవరూ అర్థం చేసుకోలేదు. దీని వాస్తవాన్నీ అర్థం చేసుకోలేదు. శబ్దం యొక్క వాస్తవికతను అర్థం చేసుకోవటం వలన రాధాస్వామి మతాన్ని అర్థం చేసుకోవటం సులభమవుతుంది.

20. శబ్దం ఆకాశగుణం అంటారు. ఇది నిజమే! గుణం అంటే ఏమిటి? అదెలాంటి వస్తువు? కొంచెం ఆలోచించు. ఈ గుణం కూడా శబ్దమే! ఎక్కడెక్కడికి ఆలోచన విచారాలు వెళ్తుంటాయో, మనసు పరిభ్రమిస్తుంటుందో, వాక్కులు చేరుకుంటాయో, అనుభవం వెళ్తుందో అవన్నీ శబ్దమే నని దీని వలన స్పష్టమవుతోంది.

21. శబ్ద రహస్యాన్ని తెలుసుకోనివారు మిగిలిన వాటిని తెలుసుకున్నా, తెలుసుకోలేక పోయినా రెండూ వ్యర్థమే! శబ్దం యొక్క వాస్తవికతను గుర్తించలేని వారు అజ్ఞానులు, అర్థంచేసుకోలేనివారు అనవచ్చు. ఈ ఒక్క శబ్దాన్ని అర్థం చేసుకో మొత్తం ప్రపంచంలోని సంగతులు అవగతమవుతాయి.

22. చైతన్యం (జ్ఞానం) వెల్లడి కావటమే శబ్దం. చైతన్యంలో ప్రాకట్యం, చలనం రెండూ ఉన్నాయి. చలనం ఉన్న చోట శబ్దం వ్యాపించి ఉంటుంది.

23. శబ్దం లేనిచోట ఏముంది అని నీవడగవచ్చు. శబ్దం లేని చోటకూడా శబ్దం ఉంది. శబ్దం లేని చోట దానిని నీవు ఎలా సాక్షాత్కరింపచేసుకుంటావు. వెల్లడి చేసే, సాక్షాత్కరించుకునే స్థితి ఏర్పడితే శబ్దం తనకు తానుగా వినిపిస్తుంది.

24. శబ్ద గుప్త తబ్ రహా అనామ్ । శబ్ద ప్రకట్ తబ్ ధరియా నామ్ ॥

అనామీ, అరూప, అలఖ, అగమ అంటూ ఉంటావు. అవేమిటి? అవి కూడా శబ్దమే! ఈ దృష్టితో ఒక వేళ శబ్దం సత్ అయితే అసత్ కూడా శబ్దమే! నోటి కథనాలు శబ్దమే అయితే మౌనంగా ఉండే వారి మౌనం కూడా శబ్దమే! శబ్ద రహితమైనది ఏదీ లేదు.

25. మిత్రులారా! రాధాస్వామి మతం యొక్క వాస్తవికతను తెలుసుకోవాలనుకుంటే ఈ శబ్దం యొక్క మహాత్యాన్ని బాగా అర్థం చేసుకోండి. జ్ఞానమార్గం సుగమమవుతుంది. ఇది అర్థం చేసుకోకుంటే ఏ విషయమూ నీకు బోధపడదు.

26. నీవు ప్రాపంచిక వ్యవహారాలు నడపదలచుకుంటే శబ్దం సహాయం అందుకో

ఒకవేళ విద్వత్తు-పాండిత్యం, బుద్ధిలను వెలుగులోకి తేదలచుకున్నా శబ్దం సహాయం తీసుకో. ఆధ్యాత్మికతత్వంతో (పరమార్థం) సంబంధం పెట్టుకోదలచు కున్నా నీవు శబ్ద సహాయమే తీసుకోవాల్సి వస్తుంది. శబ్దం సహాయం లేనిదే నీవు ఒక్క అంగుళం కూడా ముందుకు పోలేవు.

27. శబ్దం మొదట వ్యక్తమవుతుంది. ఆ తరువాతే దానిని వ్యక్తం చేసే ఆకారాలు వెలుగులోకి వస్తాయి అంటే కంటికి కనిపిస్తాయి. శబ్దక్రమంలో ఆకాశం, వాయువు, అగ్ని, జలం, పృథ్వి సాక్షాత్కరిస్తాయి. ఉదాహరణకు ఒకడు గురి చూసి తుపాకీ పేల్చాడు. అక్కడ మొదట శబ్దం వినిపించింది. తరువాత ప్రకాశం మిరుమిట్లు గొలిపింది. ఆ తరువాత గంధకం వాసన వచ్చింది. శబ్దం నుండి మూడు గుణాలు, ఐదు తత్వాలు ఎలా ఉత్పన్నమవుతాయో ఈ ఉదాహరణ వలన అర్థమవుతుంది. ఇవన్నీ శబ్దం నుండే వెలువడ్డాయి. అందుకే మూడు గుణాలు, ఐదు తత్వాలు శబ్దమేనని ఖచ్చితంగా చెప్పవచ్చు.

28. లోకం వ్యాకులంగా, శోకాకులమై ఉంది. ప్రాపంచికులకు తప్పని కష్టాలు ధార్మికులకు పరమార్థ అన్వేషకులకు కూడా తప్పవు. తమ మనసు చంచలమై ఉంటోందని రాత్రింబగళ్ళు ఫిర్యాదు చేస్తుంటారు కొందరు అభ్యాసికులు. సదా వీరిని కాలకర్మల చింతలు వేధిస్తుంటాయి. శబ్దం సహాయంతో అన్ని సమస్యలు తమకు తాముగా పరిష్కరించబడతాయని సంతులు ఆదేశించారు. వ్యక్తి శబ్ద సహాయం తీసుకుంటే చాలు. ఇంకేమీ చేసే అవసరం లేదు. కేవలం శ్రద్ధ చూపాల్సి ఉంటుంది. అట్టడుగు స్థాయి నుండి మధ్య వరకు ఎదిగిరా! నీ ఘటంలో, మస్తిష్కంలో ధ్వనిస్తున్న ధ్వనిని విను! అది నీలోనే ఉంది. వెదకడానికి ఎక్కడో బయటికి వెళ్ళే అవసరం లేదు. ఏకాగ్రతగా దానిని వినటం ప్రారంభించు. నీవు ఘటంలోపైకి అధిరోహించటంతో నీ సాధన ప్రారంభమైంది. నిన్ను శబ్దం తనకు తానుగా పైకి చేరుస్తుంది. శబ్దం ఆగి మౌనమే మిగిలిన స్థితిలోకి, నిశ్శబ్ద స్థానానికి అది నిన్ను చేరుస్తుంది. ఆ సమయంలో నీ మస్తిష్కం శూన్యమవుతుంది. కాలానికీ, కర్మానికీ చెందిన జంజాటాలన్నీ తమకు తాముగా నశించిపోతాయి. తనకు తానుగా శబ్దం అశబ్ద గతిలో వ్యక్తమవుతుంది. ఇదీ ఉపాయం. ఇందులో పరిశ్రమ గానీ, కష్టం గానీ ఏముంది? కొంచెం చేసి చూడు! కేవలం ఆరు నెలల వ్యవధిలోనే నీ స్థితి మారిపోతుంది. అభ్యాస నియమం నిన్ను జీవన్ముక్తి స్థితిలోకి చేరుస్తుంది. వ్యర్థమైన మాటలనుండి నీ నాలుకను అదుపుచేసుకో. కొద్దిపాటి సాధన చాలు. దీనిని నీవు ఎందుకు అర్థం చేసుకోవు? అర్థం చేసుకుని అభ్యాసం

ఎందుకు చేయవు? కేవలం ఆరునెలల సమయం చాలని నేను వాగ్దానం చేస్తున్నాను. ఆరునెలల అభ్యాసం నిన్ను రాధాస్వామి ధామానికి, రాధాస్వామి పదానికి చేరుస్తుంది.

29. అజ్ఞానులు, అమాయకులు, అయోగ్యులు, సంవత్సరాల తరబడి పరిశ్రమిస్తారు. మొదట్లో ఎలా అయోగ్యులుగా ఉన్నారో తరువాత కూడా అలాగే ఉండిపోతారు. వీరి హృదయంలో భ్రమ, వృధా సంశయాలు నిండిఉన్నాయి. శబ్ద సంపాదన జరగదు. మనసులోని చిక్కులలో, సమస్యలలో చిక్కుకుని ఉంటారు. పట్టుపురుగు తన లోపలినుండి తీగలు తీసి కండెచుట్టి తనే అందులో చిక్కుబడి ప్రాణాలు పోగొట్టుకుంటుంది. అట్లాగే మనిషి కాలం-కర్మల వలయంలో చిక్కుబడిపోతాడు.

30. విషయం సులభంగా ఉంది. కఠినమేమీ లేదు. కేవలం ఒకసారి అర్థంచేసుకుని పనిలో నిమగ్నం కావటమే ఆలస్యం. ప్రతిరోజూ అదే స్థితి కనిపిస్తుంది. మేల్కొంటావు. పడుకుంటావు. గాఢనిద్రలోకి పోతావు. జాగ్రదవస్థలో మనసు ఇంద్రియాల పరిధిలో కూర్చుని వ్యవహరిస్తుంటుంది. పడుకునేటప్పుడు ఈ మనసు ఇంద్రియాల స్థానాన్ని విడిచి తన స్థానంలోకి వచ్చేస్తుంది. ఆ తరువాత స్వప్నం చూడటం ప్రారంభిస్తుంది. ఇందులో ఆకాశ-పాతాళాల దారులు కలుసు కుంటాయి. తరువాత తన స్థానం నుండి లేచి సుషుప్తిలోకి వెళ్ళి ఈ మనసు ఖాళీ అవుతుంది. శూన్యగతిని ప్రాప్తించుకుంటుంది. సుషుప్తిలోని సున్న్‌లో ఏముంది? మనసు మనోరహితం -అమన్ (శాంతి) అయింది. సురత్ నిరత్ అయింది. శబ్దం అశబ్దం అయింది. ప్రతిరోజూ నీకు ఈ స్థితి అనుభవానికి వస్తూ ఉంటుందో లేదో నీవు చెప్పాలి. వస్తూ ఉంటుందా? లేదు. సుషుప్తి యొక్క సున్న్‌లోకి నీవు వివశుడవై వెళతావు. శబ్దసాధన యొక్క సంపాదనలో నీవు నిమగ్నమైనప్పుడు అభ్యాస నియమప్రభావం వలన స్వేచ్ఛగా ఈ సున్న్ స్థితి నీ జాగ్రద స్వప్నావస్థలలో ఉత్పన్నం అవుతుంటుంది. కొంచెం సాధన సంపన్నుడవైతే చాలు - కొంత సాధన చేస్తే చాలు.

31. ఒకసారి సురత్‌ను శూన్యం యొక్క శిఖరంపైకి చేర్చు. దీనిది కొద్దిపాటి రసానందం లభిస్తే చాలు ఇక ప్రపంచంలోని ఇతర రసానందం రుచిలేనిదని పిస్తుంది. ఉన్నత స్థాయికి చెందిన ఈ రసాన్ని ప్రేమించే నీవు ఈ స్థితిని పదే పదే కావాలనుకుంటావు. జాగ్రత, స్వప్నములను దాటి సుషుప్తి గాఢ నిద్ర లేదా శూన్యస్థితిని కాంక్షించినట్లే ఆ రసాస్వాదనను కోరుతుంటావు. ఇది అన్నిటినీ మించిన రసం. ప్రాకృతిక, స్వాభావిక రూపంలో అందరికీ ఈ కోరిక

ఉంటుంది. కేవలం ఒక్కసారి ఈ స్థితిని సాక్షాత్కరించుకోవటం అవసరం. ఇక నీవు నిద్రిస్తూ మేల్కొంటావు. మేల్కొంటూ నిద్రిస్తుంటావు. మేల్కొంటూ నిద్రిస్తూ సుషుప్తి రసం ఆస్వాదిస్తూ ఉంటావు.

32. జాగ్రత స్వప్న సుషుప్తులు త్రిలోకీ లని గుర్తుంచుకోవాలి. వాటిలో ఉత్థానం అవుతూ ఉంటుంది. నీవు ప్రతిదినం సుషుప్తి నుండి స్వప్నం లోకి, స్వప్నం నుండి జాగ్రదవస్థలోకి రావలసి ఉంటుంది. జాగ్రత నుండి స్వప్నం, స్వప్నం నుండి సుషుప్తిలోకి వెళ్ళవలసి ఉంటుంది. ఎందుకంటే ఈ స్థితి పిండ, బ్రహ్మాండ, పారబ్రహ్మాండాలలో కూడా ఉంది. మూడు స్థితులలోనూ కాలచక్రం తిరుగుతుంటుంది. ముందుగా ఈ మూడు స్థితులను అర్థం చేసుకునే ప్రయత్నం చేయి. తరువాత నాలుగవ పదంలోకి చేరుకున్నప్పుడే కాలచక్రం నుండి శాశ్వతంగా విముక్తి లభిస్తుంది. జీవనమరణాలు శాశ్వతంగా అంతమవుతాయి.

33. ఏం చెప్పాలి? నామానికి చెందిన అభ్యాసికుడు అభ్యాసతత్వాన్ని అర్థం చేసుకోలేదు. అభ్యాసికునిగా రూపుదాల్చనే లేదు. రేఖ గీయడానికి బయల్దేరాడు. అది గీస్తూ గీస్తూ ఆయుువు గడిచిపోయింది. చేతికేమీ అంది రాలేదు. నిజానికి విషయం సరళంగా ఉంది. కానీ ఇప్పుడు కఠినంగా మారింది. తాము అభ్యాసికులమనే చెప్పుకుంటారు. కానీ అభ్యాసమే చేయరు

**ఆసన్ మారే క్యా హువా, బుఝీన మన్ కీ ప్యాస్ ।**
**తేలీ కేరో బైల్ జ్యోం, ఘర్ మే కోస్ పచాస్ ॥**

అతడు సాధనా రహస్యాలు తెలిసిన అసలైన సంత్ సాంగత్యంలో కొద్ది రోజులుంటే ఈ కష్టాలను అధిగమించేవాడు. సంతులు తప్ప ఎవరూ ఈ శబ్ద మహాత్యాన్ని అర్థం చేసుకోలేదు.

34. ఒక వేళ ఈ శబ్దం నుండి శబ్దం యొక్క సంపాదన నుండి ఓ పద్ధతి ప్రకారంగా పని నెరవేర్చుకోకుంటే జీవితంలో ఎల్లప్పుడూ దుర్దశ ఉంటుంది. బంతిలాగా అటూ ఇటూ దొర్లుతూ తిరుగుతావు. గమ్యస్థానం చేరుకునే అవకాశం లభించదు. జనన మరణాల సమస్య ఏనాటికీ పరిష్కారం కాదు. ఈ దృష్టితోనే సత్పురుషుడైన రాధాస్వామి దయాలుడు దయతో ఆదేశించాడు. "శబ్దంతో దృఢమైన బాంధవ్యం ఏర్పర్చుకో. ఆ శబ్ద స్థితికి చేరుకో. నీ జీవితం కొద్ది రోజులలోనే ఒకటి నుండి మరొకటిగా మారుతుంది".

* * *

# నామం

## వాచ్యం - లక్ష్యం

1. గమ్యంలేని పని, గమ్య రహితంగానే ఉంటుంది. నిలకడగా చేసిన పని గమ్యానికి చేరుస్తుంది.

2. అసంబద్ధమైన పనితో జీవితంలో క్రమబద్ధత రాదు.ఎంతగా ఆచితూచి పనిచేస్తే అంతగా జీవనం నియమబద్ధంగా మారుతుంది.

3. ప్రతి పనిలోనూ రెండు అంశాలుంటాయి. వాచ్యం-లక్ష్యం. వాచ్యమంటే మాట, వచనం, వాక్కు. ఇది స్పష్టంగా తెలుస్తూ ఉంటుంది. వ్యక్తమవుతూ ఉంటుంది. లక్ష్యం ఆంతరికమైనది. అంగీకరించబడేదీ, అర్థం చేయించబడేదీ, బోధించబడేదీ వాచ్యం. చేరవలసిన గమ్యం, అయ్యే సాక్షాత్కారం, ఒకటిగా కావడానికి ఆధార భూతమయ్యేది లక్ష్యం.

4. ఈ వాచ్య-లక్ష్యాలను అనేక రకాలుగా వ్యాఖ్యానించవచ్చు. మనిషిలో వివేకం, జ్ఞానం ఉంటే అతడు బుద్ధిని ఉపయోగించుకుంటూ వాచ్య పదస్థాయి నుండి మరికొంత ఉన్నతస్థానానికి చేరి 'లక్ష్యం' పదం పైకి చేరతాడు. ఒకవేళ తెలివితేటలను ఉపయోగించుకోకుంటే 'లక్ష్యం' బహుదూరం అవుతుంది. అప్పుడు వాచ్యం యొక్క చికిత్సలు కూడా జరపబడవు.

5. లక్ష్యం ఇష్టపదం. ఇందులో తక్కువ ఎక్కువలు ఉండవు. అది ఎలా ఉందో అలాగే ఉంటుంది. వాచ్యంలో తక్కువ, ఎక్కువల శ్రేణులు ఉంటాయి.

6. ఉదాహరణకు రాధాస్వామి నామం వాచ్యం. రాధాస్వామి నామం లక్ష్యం. జిహ్వతో జపాల సంబంధం ఉన్నంతవరకు, అభ్యాసపు స్థాయిలను నిర్ణయించే ఉద్దేశం ఉన్నంత వరకు వాచ్యం అంటారు. ఇష్టపదానికి చేరినప్పుడు అది చలించనిదీ, నిత్యమైనదీ అవుతుంది.

7. గురి చూసేది వాచ్యం. లక్ష్యం గురి. వాచ్యం లక్ష్యానికి చేరుకోవడానికి దోహదపడుతుంది. చేరవలసిన గమ్యమే లక్ష్యం. తుపాకీలో తుపాకీ మందు, గుండ్లు నింపటం జరుగుతుంది. రెండు కళ్ళను ఏకీకృతం చేసి లక్ష్యం వైపు గురిచూడవలసి ఉంటుంది. తుపాకీ యొక్క ములుకు చిన్నగా నొక్కుతారు.

ములుకు నొక్కే వరకు వాచ్యం అనవచ్చు. ములుకు పై నొక్కినప్పుడు బుల్లెట్ గురిపైకి వెళ్ళింది. గుండునూ, గురినీ రెండింటినీ అర్థం చేసుకోవటం అవసరం.

8. నామం విషయంలో కూడా వాచ్య లక్ష్యాలతో పని తీసుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు రాధాస్వామి నామం నాలుకతో పలికినపుడు అది కేవలం వాచ్యం అనవచ్చు. అది గుర్తు. లక్ష్యాన్ని చూసే వరకే దీనితో పని. ఈ హద్దు వరకు రాధాస్వామి నామ సామర్థ్యం వాచ్యానిది అయి ఉంది. దీనిని వర్ణాత్మకం అంటారు. నామం స్మరించేవాడు నామం యొక్క శ్రేణులను దాటుతూ నామం యొక్క గురి గర్తు వరకు చేరినపుడు అది లక్ష్యం అనబడుతుంది.

9. నామం యొక్క లక్ష్యం ధునాత్మకం. ధున్ అంటే వినిపించే శబ్దం. ఈ ధ్వని భండారం వరకు చేరుకునే సంకల్పం పటిష్టపరచబడుతుంది. వాచ్యం వద్ద అర్థంకులేర్పడి, ధ్వనితో సంబంధం కలిగించుకోకుంటే ధ్వని ద్వారా ధ్వనితో పాటు ఏకత్వస్థితిని ఉత్పన్నం చేసుకోకుంటే ఈ నామం ఏ స్థాయిలో ఉన్నా అది వర్ణాత్మకమే అవుతుంది. దానిని ధ్వన్యాత్మకం అనుకోవడం తప్పవుతుంది. ఎందుకంటే వర్ణాత్మకంలో కేవలం బాహ్యసామగ్రి ఉంది. ధ్వన్యాత్మకంలో అంతరిక సామగ్రితోపాటు అంతరంలోని ప్రధానాంశం, దానితోపాటు అపారమైన, దృఢమైన, గాఢమైన సంబంధం ఉత్పన్నం చేసుకోవాలి. ఈ సంబంధం తెగిపోతుందనే భయం ఉండనంతగా దీనిని దృఢతరం చేసుకోవాలి. ధ్వన్యాత్మక నామంతో ఇలాంటి సంబంధం ఏర్పర్చుకున్నవారు ధ్వనితో ఏకమవుతూ ధ్వని భండారం దాకా చేరుకున్నారు. వీరు లక్ష్యాన్ని పొందారు. వీరి జీవనం ధ్వని భండారం యొక్క జీవనం అయిపోయింది. ఈ స్థితి రానంత వరకు సత్సంగి లేదా అభ్యాసి కిందిస్థాయిలలోనే పడి ఉంటాడు.

10. జిహ్వతో నామం జన్మిస్తున్నట్లే మన లోపల దాని ధ్వని వినిపిస్తుంటుంది. ధ్వని భండారం ఉన్నచోటినుండి ధ్వని వస్తుంది. ధ్వని భండారమే మన లక్ష్యం, గమ్యం.

11. దీనిని నేను మరోరకంగా వివరించేందుకు ప్రయత్నిస్తాను. సురత్ వాచ్యం, శబ్దం లక్ష్యమై ఉంది. సురత్ అని ఆత్మను (తవజ్జ) అంటారు. శబ్దం అని దాని లక్ష్యాన్ని, గమ్యాన్ని అంటారు. సురత్‌ను ఏకాగ్రం చేయటం, కేంద్రంపై స్థిరం చేయటమే వాచ్యం. అది శబ్దాన్ని వింటూ శబ్ద భండారం దాకా చేరుకున్నప్పుడు అదే లక్ష్యం అవుతుంది.

12. సురత్ శబ్దాలు పరస్పరం వేర్వేరుగా లేవు. జాతివర్గ దృష్టితో రెండూ ఒక్కటే. ఎందుకంటే ఇవి ఒక జాతికే చెందినవి కాకుంటే సురత్ శబ్దంతో ఏకం కాదు. దీని పట్ల ప్రేమను ఉత్పన్నం చేసుకోదు.

13. ప్రేమ ఒకే జాతి లేదా ఒకే వర్గం వారి మధ్యలోనే పుడుతుంది. విభిన్న జాతి, వర్గశ్రేణుల వారి మధ్య ప్రీతి, బాంధవ్యం జనించవు. ఒక వేళ జనించినా అది సత్యమైనదికాదు.

14. సురత్ శబ్దాల పరస్పర సంబంధాన్ని పువ్వులు, వాటిలోని సుగంధంతో పోల్చవచ్చు. లేదా దీపం, దాని కాంతితోనూ పోల్చవచ్చు. లేదా మట్టి పాత్ర, మట్టితో పోల్చవచ్చు. ప్రారంభస్థితిలో దృష్టిని ఏకాగ్రం చేయటం జరుగుతుంది. అది అటూ ఇటూ తొలగటం వలన వాస్తవం కోసుల దూరం అవుతుంది.

15. రెండవ ఉదాహరణ విను! నీ సురత్ పాత్ర. నా నాలుకతో వెలువడే వచనాలు శబ్దం. శబ్దానికి సురత్‌తో సంబంధం ఉంది. ఒక వేళ సురత్ లేకుంటే శబ్దం ఉన్నా లేకపోయినా ఒకటే. అందుకే సురత్ వాచ్యం. శబ్దం దాని లక్ష్యం.

16. రాధాస్వామి మతంలో సురత్ శబ్దాల వ్యాఖ్య ఇదే విధంగా చేయబడుతుంది.

17. వేదాంతంలో వాచ్యలక్ష్యాల మహావాక్యం 'తత్వమసి'అయి ఉంది.'తత్' అంటే అది. 'త్వం' అనగా నీవు. 'అసి' అనగా ఉంది. అంటే 'అది నీవే' అని అర్థం.

18. 'తత్' లేక 'అది' లక్ష్యం. 'త్వం' లేక 'నీవు' వాచ్యం. అసి - మధ్యలో ఉండేది.

19. అక్కడ విద్వత్తతతో లేక రివాజుగా "నీవు అదే" అనడం జరుగుతుంది. ఇక్కడి ఆచరణ క్రియాత్మక సురతే శబ్దమై ఉంది. "సురతే శబ్దం".

20. నీకు ఇప్పుడు వాచ్య-లక్ష్యాలు అర్థమయ్యాయని అనుకుంటున్నాను. ఒకవేళ అర్థమైతే ఇప్పుడు నేను వాటి శ్రేణుల్ని వ్యాఖ్యానిస్తాను.

21. రాధాస్వామి మతంలో సురత్ శబ్దంలో ధ్వని నామాల ఐదు శ్రేణులు నిర్ణయించబడినాయి. అందుకే ఇందులో పంచనామాల సాధన పద్ధతి నేర్పించబడుతుంది.

22. నోటిమాటలలో చిక్కుకుని ఉన్నవారు నిజానికి వాచ్యానికి చెందరు. లక్ష్యానికి చెందరు. శబ్దానికి చెందరు. నామం జపించలేరు. నామం పదం దాకా చేరలేరు.

23. ఈ ఐదు శ్రేణులను ఒకదాని తరువాత మరొకటిగా దాటి వెళ్ళటం అవసరం. సురత్ శబ్దంలోకి వెళ్ళి స్థిరపడాలి. లక్ష్యాన్ని పొందాలి. పంచనామాల స్మరణ లోని ఉద్దేశ్యం ఇదే!

24. పంచనామం - నిజానికి స్థితుల భేదమే, స్థానాల దృష్టితో వీటి మధ్య భిన్నత్వం వుంది. లక్ష్యంలోకి చేరాక ఈ భిన్నత్వం నశించి సర్వం ఏకమే అవుతుంది.

25. స్థూల దేహం యొక్క దృష్టితో నేను నీకు స్థితుల ప్రారంభిక పరిచయం చేస్తాను.

26. ప్రథమ స్థితి జాగ్రదవస్థ, రెండవ స్థితి స్వప్నావస్థ. మూడవస్థితి సుషుప్తి అవస్థ. నాల్గవ స్థితి తురియ. ఐదవది ఇష్టపదం.

27. దేహంలోని ఈ ఐదు స్థితుల భేదం చెప్పటం జరిగింది.అదే విధంగా బ్రహ్మాండంలోనూ ఐదు స్థితులు ఉన్నాయి.

28. ప్రథమ స్థితి పేరు విరాట్ లేక జ్యోతి నిరంజన లేక సహస్రదళ కమలం. రెండవస్థితి పేరు ఓంకారం లేదా అంతర్యామి లేదా బ్రహ్మాండీ మనసు. మూడవ స్థితిపేరు సవితురాత్మ హిరణ్యగర్భ లేదా బ్రహ్మయొక్క భండారం. నాలుగవ స్థితిపేరు భఁవర్ గుఫా. ఐదవస్థితి పేరు సత్.

29. నీ శరీరంలోపల స్థితుల భేదం ఉన్నట్లే బ్రహ్మాండంలో కూడా ఉన్నాయి.

30. కాలం పేరే బ్రహ్మ. కాలచక్రం సక్రమంగా నడుస్తుంటుంది. దీని చక్రాల ఆకులు ఒకసారి పైకిపోతాయి. మరోసారి కిందికి వస్తాయి. ఈ ఆధారంపై చక్రాలు తిరగడానికి కారణమైన స్థితి నాల్గవస్థితి. ఆ తరువాత దీనికి అతీతమైన ఐదవస్థితి వస్తుంది. కాలం యొక్క హద్దు కేవలం తురియా వరకే ఉంటుంది. ఇది ఐదవస్థితిలోకి వెళ్ళ జాలదు. సంతుల తురియ ఇతర మతాలలో, మతాంతరాలతో భిన్నంగా ఉంది. తురియ లేదా నాల్గవ పదం త్రిపుటి పదం యొక్క శిఖరాన ఉంటుంది. దీనిపట్ల మోసపోవద్దు. రాధాస్వామి మతంలో చేయబడిన తురియ యొక్క సంకేతం దీనికి వేరు ఉంది. పంచమ స్థితి దాకా కొంత వివేకం ఉంటుంది. దానికి అతీతమైన వాస్తవం-సారతత్వం లయస్థితిలోకి మారుతూంటుంది. అక్కడికి మనసు వెళ్ళదు. వాక్కు వెళ్ళదు. ఇది కేవలం అనుభవ సాధ్యం. అంతరీయంగా బోధ పడే విషయం. ఈ కారణం వల్లనే సత్‌లోకం లేదా పంచమస్థితికి ఆవల ఉండే స్థితిని అలఖ, అగమ, అనామాలంటారు. అలఖ, అగమ, అనామాలన్నిటికన్నీ లక్ష్యపదమై ఉన్నాయి. అభ్యాసికుడు అభ్యాసం ద్వారా సాక్షాత్కారాన్ని చేసుకోనంతవరకు అతడు ఆత్మ దాకా చేరుకున్నాడన్పించుకోడు.

31. గురువు ఆదేశించాడు: నీవు సాధన చేస్తూ, ఆచరిస్తూ, వాచ్యాన్ని లక్ష్య స్థితిలోకి మార్చి-సురత్‌ను శబ్దంతో ఏకం చేసి-సంతుల అంతిమస్థానానికి చేరుకో.

అప్పుడే ఆ మంగళమయ లక్ష్యం ప్రాప్తిస్తుంది. ఇది వినా జిభ్యతో లక్షసార్లు లక్ష్యం లక్ష్యం గమ్యం గమ్యం అని అరిస్తే లాభమేమీ ఉండదు. వాస్తవం, సారతత్వం దాకా చేరుకునే అవకాశం చేతికందదు.

32. ఈ సాధన సహజయోగం అనబడుతుంది. ఇందులో కష్టమేమీ లేదు. అధికంగా పరిశ్రమించవలసిన అవసరం లేదు. కేవలం సురత్‌తో నాదాన్ని వినటమే ప్రయోజనం. నామాన్ని జపించేవారు తమ సురత్‌ను నామంలో నిక్షిప్తం చేయాలి. అభ్యాస నియమం నిన్ను ఇష్టపదం దాకా సులభంగా చేర్చుతుంది.

33. రెండు రకాల నామాల గురించి విశ్లేషించటం జరిగింది. చేసేవారే అర్థం చేసుకుంటారు. చేయని వారికి లక్ష జన్మల దాకా ఈ విషయం అర్థం కాదు.

యహ కర్‌నీ కా భేద్ హై, నాహి బుద్ధి విచార్ .
కథనీ తజ్ కర్‌నీ కరే, తబ్ పావే కుఛ్ సార్ ॥

34. లోకులు మనస్సనే పాత్రను శుభ్రం చేయరు. ఎవరిని చూసినా అహంకారులై, పొగరుబోతులై కన్పిస్తుంటారు. అహంకారమత్తులో మగ్నమై ఉంటారు. గురుధారణ చేయలేదు. అతని సాంగత్యమూ చేయలేదు. వ్యర్థంగా రాధాస్వామి సత్సంగంలో ప్రవేశించి దీనిని అపకీర్తి పాలు చేసేందుకు ప్రయత్నిస్తుంటారు.

కబీర్ గురు కీ భక్తి కా, మన్ మే భయా ఉజాస్ ।
మన్ మంసా మాంఝు నహీం , హో న కహత్ హై దాస్ ॥

భక్తి భావ్ భాదోం నదీ, సబ హీ చలే గహరాయ్ ।
సరితా సోయి సరాహియే, జో జేఠ్ మాస్ ఠహరాయ్ ॥

దేఖా దేఖీ భక్తి కా, చఢే నా సాంచా రంగ్ ।
విపత్తి పడే పర్ ఛాండ్ సీ, జ్యోం కేంచు లీ భుజంగ్ ॥

ఎవరు భక్తులో, ఎవరు కారో అనే విషయం సత్సంగీయుల నడవడితో తెలిసిపోతుంది. ఎవరిలోనైనా అహంకారం ఉంటే వారు గురువును ధారణ చేయలేదని అర్థం చేసుకోవాలి.

సత్త్ నామ్ కే పట్ తరే, దేనే కో కుఛ్ నాహీం ।
కహాం లగ్ గురు సంతోషియే, హవిస్ రహీ మన్ మాహి ॥

మన్ దియా జబ్ ఆపనా, మన్ కే సంగ్ శరీర్ ।
అబ్ దేనే కో క్యా రహా, యోం కథ్ కహే కబీర్ ॥

ఈ ఇవ్వటంలో లోపం ఉండిపోయింది. తనువు నివ్వటం సరళమే!

మనసు నివ్వటమూ సరళమే! కానీ నిజమనసును ఇవ్వటం అత్యంత కఠినం. అజ్ఞాని సత్సంగంలో కూర్చుంటాడు. తను నామం జపిస్తానంటాడు. తన తనువు, మనసు, ధనము సర్వం గురువుకే అర్పణమంటాడు. కాని ఇది సత్యమేనా? ఈ ప్రశ్నను ప్రతి వ్యక్తీ తన మనసును అడగాలి.

మన్ దియా కహీం ఔర్ హీ, తన్ సాధో కే సంగ్ ।
కహే కబీర్ కోరీ గజీ, కైసే లాగే రంగ్ ॥

మన్ దియా తో భల్ కియా, నిజ మన్ దియా న జాయ్ ।
కహే కబీర్ తా దాస్ సే, కైసే మన్ పతియాయ్ ॥

నిజమనసు నిచ్చావా? ఒక వేళ ఇస్తే సత్యమైన సేవకుడిగా మారిపోతావు. ఇవ్వకుంటే సత్యమైన సేవకుడివి కాలేవు.

తన్ మన్ దియా అపనా, నిజమన్ తాకే సంగ్ ।
కహే కబీర్ నిర్భయ్ భయా, సున్ సతగురు పర్‌సంగ్ ॥

తన్ మన్ దియా తో భలే కియా । సిర్ సే ఉతరా భార్ ।
జో కబహుం కహా మై దియా, బహుత్ సహేగా మార్ ॥

నిజమన్ తో నీచా కియా , చరన్ కమల్ కీ ఠౌర్ ।
కహ కబీర్ గురు దేవ బిన్ , నజర్ న ఆవే అవుర్ ॥

గురు కో సిర్‌పర్ రాఖియే, చలియే ఆజ్ఞా మాంహి ।
కహ కబీర్ తా దాస్ కో, తీన్ లోక్ భయా నాహీం ॥

గురు మాథే సే ఊతరే, శబ్ద బిహూనా హోయ్ ।
తాకో కాల్ ఘసీట్ హై, రోక్ సకే న కోయ్ ॥

* * *

నమో సద్గురుమ్, సచ్చిదానంద రూపమ్ ।
నమో అద్భుతమ్, అద్వితీయం అనూపమ్ ॥ 1

నహీం రూప కోయీ హై, సబ రూప తేరే ।
తేరే సబ్ హీ పర్‌జా హై, అవుర్ భూప్ తేరే ॥ 2

ధరాసంత్ అవతార్ జగ కో చితాయా ।
దుఃఖీ దీన కో అంగ్ అపనే లగాయా॥ 3

దియా సంగ్ సత్ కా, మిలా సత్ కా జీవన్ ।
తేరే నామ పర్ శీష్, తన్ మన్ హై అర్పణ్ ॥ 3

ఝుకే రాధాస్వామీ, చరణ హఁస్తే హఁస్తే ।
తుఝే కహతే హైఁ సబ్ నమస్తే నమస్తే ॥ 5

నామం మూడు రకాలుగా జపించబడుతుంది. (1) నాలుకతో నామాన్ని జపించటమంటే దేహంతో నామం జపించటమే అవుతుంది. నాలుక శరీరంలోని అవయవమే! (2) మనసులో నామం జపించటం హృదయంతో జపించటమవుతుంది. (3) శిరస్సుతో నామం జపించటం అంటే సమస్త అవయవాల నుండి నామం జపిస్తూ అందులో లయం కావటం అవుతుంది.

జిభ్యతో - (నాలుకతో) నామాన్ని స్మరించటం జపం. ఇందులో జిభ్య మనసు, రెండూ సమ్మిళితమై ఉంటాయి. మనసుతో నామాన్ని స్మరించటం అజపాజపమవుతుంది. ఇందులో మనసుతోపాటు సురత్ కూడా సమ్మిళితమై ఉంటుంది. శిరసుతో అనగా మస్తిష్కంతో నామ స్మరణ చేస్తే అనహదమవుతుంది. ఇందులో కేవలం సురత్ మాత్రమే ఉంటుంది. ఈ మూడు స్థితులు క్షణికమైనవి. నశ్వరమైనవి. ఇందులో దేనిదీ నమ్మకం లేదు. ఎవరి సురత్ నామంలో లీనమైతే అదే నిజమైనది.

జాప్ మరే అజపా మరే అనహద్ భీ మర్ జాయె ।
సురత్ సమానీ శబ్ద్ మే, తాహి కాల్ నహిఁ ఖాయ్ ॥

నాలుకతో నామం జపించటం శారీరక అభ్యాసం. మనసుతో నామం జపించటం మానసిక అభ్యాసం. శిరసుతో - మస్తిష్కంతో నామం జపించటం ఆధ్యాత్మిక అభ్యాసం. ఈ మూడింటికిపైన నాల్గవ స్థాయి వస్తుంది. అది ప్రాప్తిస్తే చెప్పడం - వినటాల అవశ్యకత ఉండదు. అది ఈ మూడింటికంటే అతీతమైనది. మూడూ త్రిలోకి స్థానాలు. త్రిలోకీలో ఉంటూ నామాన్ని స్మరించే వారు సాధన చేస్తున్నా వారికి నాల్గవపదం లోనే అసలైన నామం ప్రాప్తిస్తుంది.

నామ రహే చౌథే పద మాహిఁ । యహ ఢూండే త్రి లోకీ మాహి ।
తీన్ ఛోడ్ చౌథా పద దీన్హా । సత్‌నామ సత గురు గతి చీన్హా ॥

నోటితో నామం జపిస్తూ మంచి పనే చేస్తున్నావు. మనసుతో నామం జపిస్తే మరీ మంచిది. అంతరంలో శబ్దం వింటే అన్నిటికంటే మంచిది. నోటితో నామ జపం చేయటం వర్ణాత్మక నామం అనబడుతుంది. మనసులో నామం

జపించటం మానసిక నామం అనబడుతుంది. శిరస్సుతో - మస్తిష్కంతో నామం జపిస్తే ధ్వన్యాత్మక నామం అనబడుతుంది. వర్ణం శారీరకమైనది. మానసిక జపం లేదా అజపా జపం ఊహించుకున్నది. ధ్వనిలో సురత్‌ను నిమగ్నం-లయం చేయటం ఆధ్యాత్మిక ధ్వన్యాత్మకం అవుతుంది.

వర్ణాత్మక నామం కేవలం బాహ్యమైనదై ఉంది. మానసిక నామం ఈ వర్ణాత్మక నామానికి వ్యాఖ్య అనవచ్చు. సురత్‌తో ధ్వనిని వినటం అన్నింటికంటే ఉన్నతమైనది. అన్నిటికంటే మహత్తు కలిగినది అని చెప్పవచ్చు. మనస్సు, వాక్కు, సురత్ మూడింటితోనూ నామజపం ప్రారంభమైంది. వాక్కు నిద్రించింది. మనసు, సురత్ ఇంకా మేల్కొనే ఉంటాయి. సురత్ శబ్దం వైపు మళ్ళినపుడు మనసు నిద్రిస్తుంది. సురత్ మేల్కొనే ఉంటుంది. సురత్ ధ్వనిని వింటూ ఉంటుంది. వింటూ వింటూ సురత్ కూడా అందులో లయమైపోయింది. సురత్-శబ్దాల రెండింటి కలయిక జరిగింది. ఇప్పుడు సురత్ శబ్దం లోపల వాటి భేదం తెలియనంతగా విలీనం చెందింది. ఈ విధంగా నామం జపించేవారు తనువు, మనసు, ధనం, శిరస్సులను నామానికి అర్పణ చేస్తున్నారు. అర్పణ జరిగింది.కాని ఇంకా జీవనంలోని క్రియాకలాపాలు పనులు మిగిలి ఉన్నాయి. వ్యవహారాలున్నాయి. పరమార్థం ఉంది. మరి ఈ నామం జపించే విధానం ఎలా గుర్తించగలం?

(ఝుకే రాధాస్వామి చరణ హఁస్తే హఁస్తే)

నవ్వుతూ తుళ్ళుతూ సంతోషంగా జీవితం గడపుతూ శిరస్సును సదా సత్పురుషుడు రాధాస్వామి దయాలుని చరణాలలో వంచి ఉంచాలి. సమస్త ప్రపంచం సత్యమైన పరమాత్ముని పూజిస్తుందన్న భావన కలుగుతుంది.

* * *

## ఆరవ ప్రకరణం

# అభ్యాసంలో ఉన్నతిని పొందే రహస్యం

1. వినడానికి అందరూ వింటారు. కానీ అర్థంచేసుకోరు. అర్థం చేసుకుని దానిని అనుసరించి తమ జీవనాన్ని చక్కదిద్దుకోరు. అందుకే సదా అసఫలురై ఉంటారు.

2. విషయం సరళమైనది. ఏ మాత్రం కఠినంగా లేదు. కాని ఎంతటి సులభ విషయమైనా శ్రద్ధగా వినకుంటే అది కఠినాతికఠినమైన అంశంగా అన్పిస్తుంది.

3. రాధాస్వామి మతయోగం ఎంతో సరళమైనది. సాధారణ వ్యక్తి సైతం కొద్దిపాటి ఏకాగ్రత, శ్రద్ధ చూపినా సులభంగా అర్థం చేసుకోగలడు. ఈ అర్థం చేసుకున్న దాన్ని ఆచరించి తమ జీవనాన్ని మెరుగుపరచుకుంటే కొద్ది నెలలలోనే ఎంతో మార్పు కలుగుతుంది. ఉన్నతి లభిస్తే అనుభవం పెరుగుతుంది. పరిచయం లభిస్తుంది. బుద్ధి, జ్ఞానాలు పెరుగుతాయి. ఇలా చేయరు గనుకనే ఆయువంతా గడిచి పోయినా ఏ మాత్రం పరివర్తన ఆ మనిషిలో కనిపించదు.

4. స్మరణ ధ్యానం భజనలలో ఏం కష్టం ఉంది? కాముకుడు నిల్చున్నా, కూర్చున్నా, తింటున్నా, తాగుతున్నా తన కామినిని స్మరిస్తుంటాడు. ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నా, శికారుకు వెళ్ళినా, ప్రయాణం చేస్తున్నా ఆమెను మరువడు. అభ్యాసికుడు తన ఇష్టదైవాన్ని స్మరించడానికి ఇల్లాగే తన మనసు నివ్వలేడా? విషయం అదే! అక్కడ మనసెలా ఇచ్చాడో ఇక్కడా అంతే! భోజనం చేయాలనే ఉద్దేశంతో అగ్ని రగిలించబడుతుంది. వంట చెరుకుతో మంటలు రగిలిస్తారు. ఎసరు పెడతారు. రొట్టెలు కాల్చుకుంటారు. ఇన్ని పనులు చేస్తున్నా భోజనం కోసం ఇదంతా చేస్తున్నాం అనే ఊహ మరుపుకు రాదు. వంట వండుతున్నామనే ఆలోచన క్షణకాలం కూడా హృదయం నుండి దూరం కాదు. ఇదే విధంగా గురు సేవకుడు గురువు యొక్క స్మరణ, ధ్యానం చేయలేడా? ఇది కఠినమైతే అది కూడా కఠినమే! ఇది సరళమైతే అది కూడా సరళమే! ఇది స్మరణ యొక్క అంశం. అర్థం చేసుకుంటే మంచిదే! అర్థం చేసుకోకుంటే చెప్పేదేముంది? అర్థం చేసుకుంటే పని నెరవేరుతుంది. లేకుంటే గాలి భోంచేస్తూ తిరుగుతుంటావు. ఎవరేం చేయగలరు? స్మరణ అంశాన్ని వివరించేటందుకు ఈ రెండు ఉదాహరణలు చాలు!

5. ధ్యానం ఏమిటి? ఏదైనా వస్తువు యొక్క ధారణకు, జ్ఞాపకానికి సంపూర్ణంగా హృదయంలో స్థానమివ్వటం! ఈ ధ్యానం దృఢమైనప్పుడు నిద్రలో దీనినే స్వప్నంగా చూడటం సంభవిస్తుంది. అదేరూపం ఎదుటికి వస్తుంది. కాముకుడు కామినిని ధ్యానిస్తూ రాత్రివేళ ఆమెను స్వప్నంలో చూస్తాడు. ఆ కామిని స్వప్నంలో అతనిని కలుసుకుంటుంది. ఇదే విధంగా గురు సేవకుడు కూడా చేస్తే గురువు ధ్యానం దృఢంఅవుతుంది. కామిని ధ్యానం సరళమూ-గురు ధ్యానము కఠినమూనా? ఎలాంటి అంధకార, ఆశ్చర్యకరమైన విషయం? నియమం ఒక్కటే! మనసును ఇవ్వకపోవటమే తేడా! విచారశక్తిని దృఢతరం చేయకపోవటమే తేడా!

ధ్యానసంబంధం స్వప్న స్థితితో ఉంది. కళ్ళు మూతబడతాయి. స్వప్నం స్థానంలో సురత్ పైకి అధిరోహించి గురు స్వరూపాన్ని తనలోపల ప్రకటింప చేసుకుంటుంది. ఏకాగ్రతనిస్తే అంతా జరుగుతుంది. లేకుంటే ఏమీ లేదు. మొదటి రెండు ఉదాహరణలు ధ్యాన విషయంలోకూడా అన్వయిస్తాయి. అర్థం చేసుకుంటే ధ్యానం సిద్ధిస్తుంది. అర్థం చేసుకోకుంటే గాలి భోంచేస్తూ తిరుగుతావు!

6. ఇక మిగిలింది మూడవ విషయం భజన. మనిషి పాటకచేరీలు వింటుంటాడు. దానికి మనసు నిచ్చాడు. అంటే మనసు పెట్టి మరీ విన్నాడు. సంతోషం కలిగింది. మత్తు కలిగింది. మౌనంగా గాఢనిద్రలోకి జారుకున్నాడు. ఇది లయ స్థితి. పిల్లలకు పాటలు వింటుంటే, కథలు వింటుంటే నిద్ర వస్తుంది. శిష్యుడు శబ్దం వింటాడు. శబ్ద అభ్యాసం చేస్తాడు. వింటూ వింటూ సాధారణ నిద్రలోకి వెళ్ళడు గానీ తన లోపల శూన్యావస్థను ఉత్పన్నం చేసుకుంటాడు. ఇదే లయస్థితి. ఇదే శూన్య సమాధి. పిల్లల వంటి సాధారణ సరళ స్వభావం తన లోపల ఉత్పన్నం చేసుకోనందుకే శూన్యస్థితి ప్రాప్తించదు.

7. ఇప్పుడిక నీవే ఆలోచించు! స్మరణ, ధ్యానం, భజనలలో ఎలాంటి స్థితి ఉంది? స్థూలజగత్తు యొక్క వ్యవహారాలు నిర్వర్తిస్తూ ప్రతి వ్యక్తి స్మరణ ధ్యాన భజలు చేస్తాడు. చేయగలడు. కానీ గురునామం విషయం వచ్చేసరికి చిత్తం ఇటు వైపు ఆకర్షితం కాదు.

8. హృదయం శుద్ధంగా ఉండాలి. ఆసక్తిగా సత్సంగం చేయాలి. ఇక కఠినం ఏముంది?

9. స్మరణ ఎలా ఉండాలి? "దిల్ బాయార్ దస్త బకార్"! నీవేం పని చేస్తున్నా నీ గురువు జ్ఞాపకం మనసులో మెదలుతుండాలి. ఇది స్మరణ! మరి ధ్యానం ఏమిటి? వినండి!

" దిల్‌కే ఆయినే మే హై తస్వీర్ యార్ ।
జబ్ జరా గర్దన్ ఝుకాయీ దేఖ్ లీ ॥ "

కళ్ళు మూసుకోగానే గురుని స్వరూపం అంతరంలో సాక్షాత్కరించకుంటే ఆ ధ్యానం ఎందుకు?

"లకీర్ కే ఫకీర్" అన్నట్లు నిర్లక్ష్యంగా ఉండేవారు ఎన్నడూ దారిలోకి రారు. భ్రమ మరియు కల్పనలలో తమ మోకాలుని అడ్డు పెడుతుంటారు. ఇక మరి వీరి ఉన్నతి జరగాలంటే ఎలా జరుగుతుంది? వీరికి అభ్యాసంలోని ఆనందం రావాలంటే ఎలా వస్తుంది?

భజన ఎలా జరగాలి? దానికి సమాధానం ఇది:

తీన్ బంద్ లగాయ్ కర్,సున్ అనహద్ ధున్ తాన్ ।
భజన్ సమాహిత్ చిత్త్‌కర్, అవుర్ అవుర్ నహీం కాన్ ॥

శబ్దం వింటూ వింటూ సురత్ శబ్దంతో కలసి ఏకమవుతుంది. ఇది దీని స్వభావం. మొదట్లో సురత్ సురత్‌గా ఉంటుంది. కాని భజన వింటూ వింటూ నిరత్ అవుతుంది. పిచ్చి వాళ్ళకు సురత్ నిరత్‌ల జ్ఞానం కూడా ఉండదు. వారు మనస్ఫూర్తిగా సత్సంగం చేయరు. ఏకాగ్రతతో వాణి పఠనం చేయరు. ఇక గురువాణి తన రహస్యాన్ని వీరికి ఎలా అందిస్తుంది? గురువాక్కు ఏ విధంగా గమ్యం వైపు తీసుకుపోతుంది?

మన్ దియా కహీం అవుర్ హీ, తన్ సాధూ కే సంగ్ ।
కహే కబీర్ కోరీ గజీ । కైసే లాగే రంగ్ ॥

సూక్ష్మత పవిత్రలతో వ్యవహరించకుంటే సఫలత ఎలా లభిస్తుంది? మాట చిన్నదే!

11. బూంద్ కా చూకా ఘడా ఢల్‌కావే ।
సో రస్ ఫిర్ సపనేహు నహీం పావే ॥

12. రాధాస్వామి మత సాధన అభ్యాస విషయాన్ని పరిచయం చేసింది. రాత్రింబగళ్ళు సత్సంగంలో అదే అంశం బోధించబడుతుంది. కానీ

మూరఖ్ కో సమఝావతే, జ్ఞాన్ గాంఠ్ కా జాయ్ ।
కోయలా హోయ్ న ఊజలా, చాహే సౌ మన్ సాబున్ లాయ్ ॥

13. మేఘాలు అమృతాన్ని వర్షించినా వెదురు మొక్క ఎప్పటికీ పుష్పించదు. ఫలించదు. మూర్ఖునికి గురువుగా బ్రహ్మ దిగి వచ్చినా అతడు చైతన్యాన్ని పొందడు. సమయం నష్టపరుచుకుంటాడు. రాధాస్వామి మతానికి చెడు పేరు తెస్తారు. పాతిక సంవత్సరాల నుండి సాధన చేస్తున్నాను కానీ ఏమీ ఫలితం లేదని ఒకరంటారు. ఈ జీవనంలో ఏమీ కాదు మరో జన్మ ధరించాల్సి వస్తుంది అని మరొకరంటారు. గురుమూర్తి యొక్క ధ్యానం కానే కాజాలదని ఇంకొకరంటారు. చిన్న పిల్లలకు అ, ఆ, ఇ, ఈ అని అక్షరాలు దిద్దిస్తారు. శిక్షణనిస్తారు. చదువు నేర్పుతారు. వాళ్ళు గొప్ప విద్వాంసులవుతారు. సత్‌పదం యొక్క జిజ్ఞాసువులకి స్మరణ ధ్యానం భజనల పద్ధతి చెబుతాడు గురువు. అయినా వీరు గురువు ధ్యానం చేయరు. శబ్దం ప్రకటం కాదు. గురువు స్వయంగా స్మరణ ధ్యానం భజనల శిక్షణ ఇచ్చినప్పుడు అది ఫలించకూడదనుకుంటాడా? ఆలోచించండి.

ఈ సరళమైన మాటలను కొంచెం విచారించండి. ఆలోచించండి. ఆ తర్వాత అభ్యాసంలో మనసును ఏకాగ్రం చేయటం వలన పని జరుగుతుంది.

* * *

# ఏడవ ప్రకరణం

# సంత్ మతం

ఏకంలో అనేకం ఉన్నాయి. అనేకంలో ఏకం ఉంది. కాలంలో మాయ, మాయలో కాలం ఉన్నాయి. పురుషునిలో ప్రకృతి, ప్రకృతిలో పురుషుడు ఉన్నారు. గుణాతీతం (జాత్)లో గుణం (సిఫాత్); గుణంలో గుణాతీతం ఉన్నాయి. ఈ ద్వంద్వం పేరే ప్రపంచం. ప్రపంచం మరేమిటో కాదు. కేవలం ద్వంద్వం యొక్క స్థానం. ద్వంద్వంలో సదా జగడం జరుగుతూ ఉంటుంది. అహంకారం వినోదిస్తూ ఉంటుంది. ఇది ప్రకృతి నియమం. ఏకత్వం, అద్వితీయ తత్వాల శిక్షణను నువ్వెంతగా ఇచ్చినా ద్వంద్వం యొక్క లక్షణాన్ని ఎలా చెరపగలవు? ఇక్కడ తర్కవితర్కాలతో, దార్శనిక వాద వివాదాలతో పని జరగదు. మాటలు చెప్పటం వేరు. వాస్తవాన్ని తెలుసుకోవటం వేరు. అమూల్య జీవనాన్ని వృధా కబుర్లతో నష్టపరచుకోవటం ఎందుకు?

సంత్ మతం ఈ జగడాలలో చిక్కుకోదు. సంత్‌మతం మాయను మిథ్య అనో, జరగనిదనో చెప్పదు. జీవన పరిధిలో మాయ ఒక వస్తువు. ఇది తన అస్తిత్వాన్ని నిలుపుకొని, మరో అస్తిత్వపు ఆధీనంలో ఉంది. ప్రారంభిక సత్సంగంలో కేవలం ఇంతవరకే బోధిస్తేచాలు! ఇంత వరకు అర్థం చేసుకుంటే చాలు! మనస్సు కేంద్రాలు మారిన కొద్దీ దీని రహస్యం దానంతట అదే అర్థమవుతుంది. ఈ శ్రేణులను దాటినప్పుడు చెప్పేదీ, వినేదీ ఏమీ ఉండదు.

ఒకవేళ నీవు ఇలాగే ఏకానేకాల చిక్కులలో పడి ఉంటే దీని వలన నీచేతికేం అందుతుంది? నీకేం లభిస్తుంది? ఈశ్వరుడు ఒక్కడే! సరే! అయితే ఏమిటి? మనసును ఈశ్వరునితో ఎలా జతకలుపుతావు. ప్రపంచంపట్ల అది మృతి చెందనే లేదు. ఈశ్వరునివైపు బయలుదేరావు. ప్రపంచం నీ కొంగు వదలకుండా పట్టుకుంది. ఇటు ప్రపంచానికీ అటు పరమాత్మునికి గాకుండా మిగులుతావు. అలా మనిషి జీవితమంతా దుఃఖమయంగానే గడిచిపోతుంది. అందుకే సంత్ మతం హెచ్చరిస్తోంది. "ఓ మనిషీ! ఏ జగడంలో ఇరుక్కున్నావు? ఏకానేకాల సంపాదన సాధనను సులభంగా చేయి, కొంచెం సేపు సత్సంగం చేయి. సురత్ శబ్దయోగ అభ్యాసం చేయి. మనసు యొక్క గదిని మార్చు, వాస్తవం తనకు తానుగా బోధపడుతుంది. ఏకానేకాల చిక్కులలో చిక్కుకుంటే నీకేమీ లభించదు.

అసలు సత్యమేమిటంటే ఈ 'వాస్తవం' అనేది ఒకటిలోనూ లేదు. రెండింటిలోనూ లేదు. అది ఎలా ఉందో అలాగేఉంది. లోకమనే తోటలోకి వచ్చి పళ్ళు తినాలనుకుంటే పళ్ళు తిను! మొక్కలు లెక్క బెట్టాలనుకుంటే మొక్కల్నే లెక్కబెట్టు. ఇందులోనే మునిగి తేలుతుంటావు. చివరికి ఏమీ లభించదు.

సంత్ మతం కేవలం శుద్ధ జ్ఞానం కాదు. (శుద్ధ) కర్మకాండల మార్గమనీ చెప్పలేం కాని అది జ్ఞాన, కర్మల తత్వం. అది జ్ఞానాన్ని విమర్శించి ఖండించదు. కర్మ విరోధులతో సంబంధం పెంచుకోదు. కానీ దీని మార్గం జ్ఞాన, కర్మల మధ్య కన్పిస్తుంది. ఇది మతాలకో, ప్రపంచానికో సంబంధించిన మార్గం కాదు. సంబంధ అసంబంధాల మార్గం. కర్మ జ్ఞాన ఉపాసనలను సమ్మిళితం చేస్తూ కర్మనూ ఆచరణనూ తన వెంట నడిచేవానిగా చేసుకుంటుంది. ఇది ఒక రకమైన ఆచరణ మార్గం. ఇందులో ఆచరణ, వివేక జ్ఞానాలు ఒకదాని వెంట మరొకటి ఉంటాయి.

ముందుగా సముచితమైన పద్ధతిలో మానవీయ భావనలను వ్యాఖ్యానించటం వలన అనేక భ్రమలు, విచారాలు ముళ్ళ వలె గుచ్చుకోకుండా ఉంటాయి. లేకుంటే ఈ విచారాలే, ఈ ఆలోచనలే ముందు ముందు వ్యాకులపరిచే వాతావరణాన్ని

ఏర్పరుస్తాయి. దాని వలన మనిషి తప్పుదారి పట్టవచ్చు. సంత్ మతం తన సాధన, అభ్యాసాల కోసం మనసు నిలిచే స్థానాలను, యుక్తిని నేర్పుతుంది. ఈ యుక్తి చేతికందితే ఇతర సంబంధమైన అంశాల భయం శాశ్వతంగా హృదయం నుండి దూరం అవుతుంది. జాగ్రత్త! ఈ విషయం అర్థం కానంతవరకు అడుగు ముందుకు వెయ్యకూడదు. లేకుంటే మోసపోతావు. అర్థం చేసుకుంటే ఆధ్యాత్మిక లాభం కలుగుతుంది. ఈ జీవనకాలంలోనే నిన్ను నీవు ఉత్తమంగా మార్చుకోగలవు. అర్థం చేసుకోకుంటే 'సాధనాభ్యాసాలుచేసి సిద్ధిశక్తి చమత్కారాల చిక్కులలో చిక్కుకుంటావు. ఒకవేళ ఇది కాకుంటే మతాలను పాటించే వాటిపై పక్షపాతివీ, సంకీర్ణ హృదయుడవూ, మూఢ నమ్మకాలు గల వాడివీ అవుతావు. నిన్ను నీవు పొగడుకుంటూ ఇతరులను ఏవగించుకుంటావు. వారి హృదయాలను దుఃఖపెట్టే అపరాధం చేస్తావు. ధర్మం యొక్క అసలు ధ్యేయం నుండి దూరమవుతావు. వంచింపబడతావు.

రాధాస్వామి మతంలో సత్సంగం, అభ్యాసం- ఈ రెండు విషయాలపైనే అధిక శ్రద్ధ ఇవ్వటం జరుగుతుంది. అభ్యాసికుల మనసు స్థానాలను మార్చి సురత్ స్థానానికి తీసుకురాబడుతుంది. మనోమత జీవనానికి బదులుగా సురత్ జీవన అర్హత లభిస్తుంది. కానీ చిక్కేమిటంటే మనసు స్థానాన్ని మనసు తీరాన్ని మార్చే రహస్యాన్ని అర్థం చేసుకునేవారు వేలలో ఒక్కరు కూడా దొరకరు. మనసు చంచలమైనది. మనసు నిశ్చలమైనది. మనసులో చంచలత్వం, నిశ్చలత్వం రెండూ ఉన్నాయి. మనసు - మనసు స్థానంలో మనసు తీరంలో ఉన్నంతవరకు మనన శక్తి కారణంగా అది చంచలంగా ఉంటుంది. కానీ అది సురత్ స్థానంపై కూర్చున్నప్పుడు నిశ్చలమవుతుంది. ఈ రహస్యాన్ని కేవలం ఒక్కసారి అర్థం చేసుకుంటే చాలు! మనసు యొక్క మననశక్తిపై చంచలశక్తిపై విజయం పొందుతావు.

ఈ మనసే అహంకార స్థానంలో కూర్చుని నిన్ను అహంకారిగా, దురాశ స్థానంలో కూర్చుని దురాశపరునిగా, కామం స్థానంలో కూర్చుని కాముకునిగా, క్రోధం స్థానంలో కూర్చుని క్రోధిగా, మోహం స్థానంలో కూర్చుని మోహిగా తయారుచేస్తుంది. ఈ మనసే నిన్ను దీనత్వ స్థానంలో కూర్చుని దీనునిగా, నిర్లోభ స్థానంలో కూర్చుని నిర్లోభిగా, కామ రహిత స్థానంలో కూర్చుని కామరహితునిగా, క్రోధ రహిత స్థానంలో కూర్చుని క్రోధరహితునిగా, నిర్మోహస్థానంలో కూర్చుని నిర్మోహిగా చేస్తుంది. ఒకవేళ ప్రయత్నిస్తే దైనిక జీవన వ్యవహారంలో ఇవన్నీ చూడగలవు. ఇలా మనసు నిలిచే స్థానాలు మారినప్పుడు శిష్టునిగా అశిష్టునిగా చింతలేని వానిగా, చింతించే వానిగా మనిషి మారుతుంటాడు. ఇక్కడ ఉన్నదంతా దీని లీలా వినోదమే అనవచ్చు. ఇది నీవు సులభంగా అర్థం చేసుకోగలవు.

ఒక వ్యక్తికి పిచ్చి పట్టింది. ఇందుకు కారణం ఏమిటి? అతని శరీరంలో అతని మనసు మనన శక్తి లోటు అధికంగా ఉన్నచోట నివాసం ఏర్పర్చుకుంటుంది. ఇప్పుడు మనసు నిర్భయమవుతుంది. దేనినీ లెక్క చేయదు. మరణమంటే భయపడదు. జీవించాలని కోరదు. ఈ వికారం దానికి ఎందుకు వచ్చింది? ఎందుకంటే అతని మనసు యొక్క స్థానం మరోచోటికి మళ్ళింది. మనసు తన అసలైన స్థానంపై, స్థితిపై ఉన్నంతవరకు అది ఆలోచించటంలో, అర్థం చేసుకోవటంలో నిమగ్నమై ఉంటుంది. ఇలా అతిగా ఆలోచించి, అర్థం చేసుకునే అలవాటులోనే దాని చంచలత్వ రహస్యం దాగి ఉంది. భయం కలిగిన అది అచేతనం అవుతుంది. నిర్భయత్వస్థితిలో శాంతంగా ఉంటుంది.

దయాల్ మతం ఈ మనసు గదిని మార్చే యుక్తిని నేర్పిస్తుంది. అయితే అది మనసును చంపాలనే యుక్తి కాదు. మనసు ఎంతో ఉపయోగపడే వస్తువు. ఇది అన్ని పనులలోనూ ఉపయోగపడుతుంది. కనుక ఇది జీవించి ఉండటం అవసరం. చంచలత్వ స్వభావాన్ని వదిలిపెట్టగలిగేలా దానిని మార్చాలి. మనసును అలాంటి స్థానం పైకి చేర్చాలి. ప్రపంచం, పరమార్థం రెండింటి పనులనూ అది చేయాలి. దానితో పాటే మనసుకు ఆంతరిక ప్రసన్నత లభిస్తుండాలి. సురత్ స్థాన వివరాలను రాధాస్వామి మతం స్పష్టంగా చెబుతుంది.

సురత్ స్థాన రహస్యం తెలియనందున సాధకుడు చిక్కులపాలవుతాడు. ఏదో ఒక స్థానం పైకి ఆకర్షించబడినప్పుడు తనకు తోచిన రీతిలో సాధన చేస్తూ సురత్ స్థాన వివరాలు తెలుసుకొన్న అతడు ఏదో ఒక విశేషమైన అంతరీయ స్థానాన్ని చూసి అందులోనే చిక్కువడిపోతాడు. విశేష శక్తి స్థానంపై అతని సురత్ కూర్చుండిపోయినందున సిద్ధి శక్తి లభిస్తుంది. కాని ఆపైన అతని ఆధ్యాత్మిక ఉన్నతి ఆగిపోతుంది. ఇక అతని సాధన నిరర్థకమవుతుంది. ఎందుకంటే అతని మనసు కిందకి దిగదు. ఆ ప్రత్యేక-విశేషస్థానాన్ని విడిచి పైకీ వెళ్ళదు. త్రిశంకు స్వర్గంలో వలె మధ్యలోనే నిలిచిపోతుంది. ఈ స్థితి మంచిది కాదు. అధ్యాత్మిక అనుభవం కలిగిన గురువు దొరకనంతవరకు అతని పరిస్థితి శోచనీయంగా మారుతుంది.

అందుకే రాధాస్వామి మతం సురత్ నిలిచే స్థానాల చిరునామాలను చెప్పి అభ్యాసికులకు ఉన్నతి మార్గం చూపిస్తుంది. అందువలన ఎవరూ ఏ చోటా ఆగి నిలిచిపోయే ప్రమాదం ఉండదు. స్థానం మార్చే విషయంలో శ్రద్ధ, ఏకాగ్రత చూపటంవలన ఈ అంశాలన్నీ అర్థమవుతాయి. విధి పూర్వకంగా అభ్యాసం చేసేవారు సాధన స్థానాలపై ఉన్నతిని పొందుతూ ఆత్మ శరీరాల ఆపేక్షిక మండలాలను దాటుతారు.

## ఎనిమిదవ ప్రకరణం

# ఆదర్శ - ఇష్ట దైవం - వాస్తవం

అది ఒకటి కాదు అనేకం కాదు. ఒకటీ, అనేకం రెండూ తానే అయి ఉంది. స్పష్ట పదాలలో పూర్తిగా నిర్ణయం చేయబడజాలని వస్తువే ఆదర్శం-ఇష్టదైవం-వాస్తవం. దీనిని చెప్పేవాడు చెప్పలేడు. వినేవాడు వినలేడు. తెలుసుకునేవాడు తెలుసుకోలేడు. గుర్తించేవాడు గుర్తించలేడు. మౌనంగా ఉన్న ఆ స్థితి ఆశ్చర్యకరమైన స్థితి. ఇది వర్ణనకు అతీతంగా ఉంది. అనుభవం వలననే కొంత తెలుస్తుంది.

అది చెప్పే విషయం కాదని కొందరు అంటూ ఉంటారు. కానీ దీని గురించి కొద్దో గొప్పో చెప్పనివారు ఒక్కరు కూడా కనిపించరు. ఆశ్చర్యపోయిన వారు తమ హృదయాలలోని భావాలను దాని దాకా చేర్చడానికి ప్రయత్నం చేస్తారు. కానీ మౌనంగా ఉండటం తప్ప వారికి ఏ ఉపాయం తోచదు. మాట్లాడుతూ, చెబుతూ మౌనంగా ఉంటూ దానిని ప్రశంసించే ఏర్పాటు ఉంటుంది. విశ్వాసం, అవిశ్వాసం, స్వీకృతి, అస్వీకృతుల శక్తులు కూడా పరాధీనతలో వివశత్వంలో ఉంటాయి.

హైరత్ హైరత్ హైరత్ హోయీ ।
హైరత్ రూప ధరా పుని సోయీ ॥

నాలుగు వైపులా దీని వర్ణనే ఉంది.కాని దాని వైపు నుండి శిథిలత మౌనం ఉంది. అందరికీ దాని అన్వేషణ, కోరిక ఉన్నాయి. అందరికీ దానిపట్ల నిర్లక్ష్యం కూడా ఉంది. చివరికి అది ఏమిటి? తెలుసుకున్న వారి 'తెలుసుకోవడం' తెలియని దానితో సమానం. తెలుసుకోని వారికి ఏదీ తెలియదు. అస్తికులు, నాస్తికులు, నమ్మేవారు, నమ్మనివారు రెండు వర్గాల వారు ఈ స్థానంపై ఒకలాంటి సామర్థ్యమునే ఉంచుతారు. ధర్మపరులూ, అధర్మపరులూ ఈ విషయంలో ఇద్దరూ సమానమే! ఆశ్చర్యం తప్ప ఏ విషయమూ అర్థం కాదు. విచిత్రమైన వ్యవహారం.

అందరికంటే ముందుగా ఋషులు, మునులు దీని వైపు ఆకర్షితులయ్యారు. అన్నీ అతడే! 'అన్నీ అతనిలోనే ఉన్నాయి!" అని ఋషులన్నారు. "ఏమి చెప్పడానికీ వీల్లేదు! చెప్పలేం" అన్నారు మునులు. వాళ్ళు మౌనంగా ఉండిపోయారు.

ఋషులు మంత్రద్రష్టలనీ, 'సత్' రహస్యం తెలిసిన వారనీ అంటారు. మునులను 'మౌనసాధన' చేసే వారని చెప్పటం జరిగింది. ఇలా రెండు శాఖలు ఉత్పన్నమయ్యాయి. కొందరు స్వీకరించిన, ఆచరించిన వ్యవహారాన్ని 'ఏతి' మార్గం అనబడింది. మరి కొందరు స్వీకరించిన దానిని 'నేతిమార్గం' అన్నారు. 'ఏతి' అంటే

‘ ‘అదేఇది’ ‘నేతి’ అంటే అది ఇది కాదు’ అని అర్థం. వీరే ఆస్తిక, నాస్తికులయ్యారు. వీరిలో ఎవరూ చరమ సీమకు చేరకపోవటం ఆశ్చర్యకరం.

అక్కడికి ఎవరు పోగలరు? ఇద్దరూ వ్యగ్రత తప్ప మరో ఉపాయం చూడలేదు. కానీ వారు స్వాభావిక భావాన్ని ఏం చేస్తారు? అది అందరినీ తన వైపు ఆకర్షిస్తుంటుంది. విశ్రాంతిగా ఉండనీయదు. హృదయ స్థితిని ఎవరేం చేస్తారు? ఋషులు ధ్యానమగ్నులయ్యారు. ధ్యానిస్తూ మంత్రాల రూపంలో ఆ పరమాత్మ స్థితిని స్తుతిస్తూ భావయుక్తంగా రాగాలాపన చేశారు. అవన్నీ వేదాల్లో నిండి ఉన్నాయి. మునులు జ్ఞానులయ్యారు. బుద్ధి యొక్క తీవ్రత, తీక్షణత, ఉగ్రతతో పని చేయసాగారు. వాటి విషయాలు ఉపనిషత్తుల రహస్యమయ వచనాలలో నిండి ఉన్నాయి. ఇవి ప్రపంచంయొక్క ఆదిమార్గపు రెండు శాఖలు.

ఋషులు కర్మకాండల నియమాల బీజం వేశారు. కర్మ యొక్క క్రమంలో దానిని అందుకునే యుక్తిని కనిపెట్టదలచారు. కానీ అది చేతికి అందుతుందా? అందలేదు. ఎందుకంటే తత్వభావాలతో, గుణాలతో దానికి సంబంధం ఉంది. దివ్యశక్తులు దేవతలుగా పిలువబడసాగారు. ఆవాహన చేయటం వలన దేవతలు రాసాగారు. సిద్ధిశక్తి రాసాగింది. శక్తులు పెరిగాయి. మనుషులలో వీరికి మాననీయులనే గుర్తింపు వచ్చింది.

మునుల జ్ఞాన కాండ బీజం వేశారు. పరమాత్ముని ప్రాప్తికోసం జ్ఞానమే సాధనం అని చెప్పారు. కర్మస్థితి విశేషమైనదని వారి దృష్టిలోకి రాలేదు. వీరు సత్‌విచారాలవైపు ఆకర్షితులయ్యారు. వారికి ఏదో ఒక హద్దు వరకు హృదయం యొక్క శాంతి సుఖాల రుచి దొరకసాగింది. వారు కూడా మనుషులలో పూజనీయులుగా గణుతింపబడసాగారు.

ఇదీ ఈ రెండు ప్రణాళికల పరిణామం. ఈ ‘ఏతి-నేతి’ మార్గాల అతి సూక్ష్మస్పష్ట ఇతిహాసం. ‘ఏతి’ వారి వాదన ఏది ఉందో అదే ఉండగా ‘నేతి’ మార్గం వారు “అతడు ఇందులో ఏదీ కాదు” అంటారు. మొదట్లో ప్రతి రెండు జట్టుల స్థితి ఒక హద్దు వరకు సంతోషజనకంగానే ఉంది. కాని ఆ తరువాత సాధన సంపన్నులు తగ్గిన కొద్దీ వారి స్థానాన్ని విద్వాంసులు ఆక్రమించారు. పరస్పర విద్వత్తుతో కూడిన వాదవివాదాల క్షేత్రం విస్తృతం అయింది.

‘ఏతి’ మార్గం వారు తమ సిద్ధాంతాన్ని విస్తృతం చేశారు. నేతి మార్గం వారు ఈ సిద్ధాంతాలను శక్తి హీనమైనవనీ, నిరర్థకమైనవనే భావించి బుద్ధి సాయంతో పరిశోధనలో పడ్డారు. ఇది కర్మ జ్ఞానాల యోగ్యత అయింది. యుగాల పర్యంతం ఈ స్థితి ఏర్పడింది. దీని క్రమంలో ఒక మూడవ జట్టు సాక్షాత్కరించింది. ఇది సమస్త

ప్రపంచాన్ని ఆశ్చర్య చకితులను చేసింది. అది కర్మల జ్ఞానాలను రెండింటిని అపర్యాప్తంగా భావించి ఉపాసనా కాండ ప్రాముఖ్యాన్ని చాటింది. ఒక సర్వజనామోద మార్గం కనుగొని దానిని అంగీకరించే వారికీ, అంగీకరించని వారికీ పరిచయం చేశారు. ఇది ఎక్కువ మందికి సంతోషాన్ని కలిగించింది.

ఇది ధర్మ త్రిపుటి. ధర్మం యొక్క త్రిపుటి. ఇది హిందువులలో ఇప్పటివరకు స్పష్టమైన రూపంలో దృష్టి గోచరం అవుతుంది. మొదట్లో ఉపాసనా కాండలేదు. జ్ఞాన, కర్మ మార్గాలు మాత్రమే ఉండేవి. ఇది తరువాత కనుగొన్న మార్గం. ఉపాసన రెండు సంస్కృత పదాలతో ఏర్పడింది. ఉప అనగా దగ్గర, సమీపంలో; అసన మనగా కూర్చోవటం సమీపంలోని సాంగత్యం పేరే ఉపాసన. శిష్యులు ఋషుల వద్ద కూర్చుని ప్రశ్నోత్తరాలు జరిపేవారు. దీనినే ఉపాసన అనేవారు. ఈ ఉపాసన కొన్నాళ్ళకు భక్తి రూపం ధరించింది. ఇందులో ధ్యానానికి సంబంధించిన అంశాలను పెంచటం జరిగింది. కానీ ఉపాసన క్రమంగా పెరిగిపోయి - అందులో వేల రకాల మాటలు సమ్మిళితమయ్యాయి. ఉదాహరణకు పూజలు, వ్రతాలు, తీర్థయాత్రలు మొదలైనవి. ఇవి కూడా క్రమేణా సారం నుండి, వాస్తవం నుండి దూరమై నితాంతం బహిర్ముఖిగా మారింది. బహిర్ముఖి కావటం వలన పలురకాల సిద్ధాంతాలు రూపొందించారు. దీనివలన మనిషి వాటి వ్యవహారాల్లోనే పడి ఉంటూ తన ఆయువును నష్టపరచుకుంటాడు. ఇహలోక పరలోకాలు రెండింటినీ పోగొట్టుకుంటాడు.

ఇదే విధంగా కర్మ జ్ఞాన ఉపాసనల మూడు రూపాలు క్రైస్తవులు కూడా అంగీకరించారు. ముసల్మాను సూఫీలలో కూడా ఈ మూడు మార్గాలూ ఉన్నాయి. వాటిని వాళ్ళు శరీయత్, తరీకత్; మార్ఫత్ అంటారు.

శరీయత్ అనేది సాధారణ ప్రజల శిక్షణకోసం, మార్ఫత్ అనేది ముఖ్యంగా విద్వాంసుల కోసం. తరీకత్‌ను సామాన్యులు, ప్రముఖులు అందరూ ఇష్టపడతారు. సూఫీల పెద్ద జట్టును తరీకత్ వాలా అంటారు. శరీయత్ అభిమానులు తరీకత్ మార్గంలోనే నడుస్తారు.

ఉపాసన చేసే వారి మార్గాన్ని సంతులు స్వీకరించలేదు. ఆ సిద్ధాంతానికి బద్ధులు కాలేదు. కానీ మధ్యస్థ మార్గం స్వీకరించారు. ఇది రెండింటికీ మధ్యలో ఉంది. అందుకే దానికి సుషుమ్న మార్గమనే పేరుపెట్టారు. ఇది ఇళా పింగళల మధ్యలో ఉంటుంది. ఇది పనిచేసే మార్గం. పని, ఆచరణ వల్ల నడవడిక వస్తుంది. ఆచరించి చూడు! అప్పుడు రహస్యం తెలుస్తుంది.

సంత్ మతానికి మూడు స్థంభాలు. సతగురు, సత్సంగం, సత్‌నామం. వీటి

పునాది ఈ సిద్ధాంతంపైనే స్థాపించబడి ఉంది. కానీ ఏ సమయంలో భిన్నమైన దృశ్యం అనుభవానికి వస్తుందో అక్కడ దానికి సిద్ధాంత బద్ధమయ్యే స్వేచ్ఛ ఉంటుంది. ఈ రెండు పంక్తులను శ్రద్ధతో అర్థం చేసుకో. అప్పుడు సంత్ మతం అంటే ఏమిటో అర్థం చేసుకోగలవు. ఒక వేళ దానిని అర్థం చేసుకోకుంటే నీవు కూడా అన్య సంప్రదాయాలవలె పక్షపాతివీ, సంకీర్ణ హృదయుడివీ, మొండిపట్టుదల గల వాడివీ అవుతావు. సంతమతం కూడా నీ మెడకు గొలుసులా అయి బంధనాలలో, చిక్కుల్లో పడేస్తుంది. అప్పుడు ఇంత చేసినా నీ సాధనంతా ధూళిలో కలిసిపోతుంది.

ఇది మధ్య మార్గం. బంధనంలో నిర్బంధనం, నిర్బంధనంలో బంధనం దీని స్వభావం. దీని ప్రాముఖ్యత తెలుసుకోనిదే అసలు అంశం చేతికందదు. గురు నానక్ కథనం ఇలా ఉంది.

**జబ్ లగ్ దేఖో న అపనే నైనా ।**
**తబ్ లగ్ మానో న గురు కే బైనా ॥**

* * *

# తొమ్మిదవ ప్రకరణం

## అంతిమ శబ్దం

అనామ, అరూప, అకాల, అగమ, అలఖ అనబడే ఆ పరమతత్వాన్ని కలుసుకోవాలనుకునే జిజ్ఞాసువులు ముందుగా ఎవరైనా పూర్ణపురుషుని సాంగత్యంలోకి వెళ్ళి, ఆయన సత్సంగంలో పాల్గొనాలి. గురువు అశబ్ద చలన రహిత స్థితిలో ఉంటూ, నాల్గవ పదంలోని నివాసి అయి ఉండాలి.

ఇలాంటి పూర్ణపురుషుని సాంగత్యం కొన్ని రోజులు చేసి అతని నుండి సారరహస్యాన్ని తెలుసుకోవాలి. అతని ఆదేశానుసారం సురత్ శబ్దయోగసాధన అంతరీయంగానూ, బాహ్యంగానూ చేస్తూ తనకు తాను ఓం భూః, ఓం భువః,. ఓం స్వః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓం సత్యం అనే శ్రేణుల పై నుండి వెళ్తూ, వాటిని దాటుతూ ముందుగా శబ్దగతిని ప్రాప్తించుకోవాలి. ఆ తరువాత అశబ్దగతి ప్రాప్తింపచేసుకొని ఆ పరమతత్వాన్ని కలుసుకొని దానిలో ఏకం కావాలి. నామ రూపాలు లేని ఆ పరమతత్వం సమస్త నామ రూపాలు కలిగి ఉంటుంది. అన్నీ దాని ఆధారం పైనే ఉన్నాయి.

ఈ పరమతత్వాన్ని, ఇలాంటి పూర్ణపురుషుడు సతగురు స్వరూప దయాలునిలో సర్వవ్యాపకుడని భావించి, విశ్వసించి అతని సాంగత్యం, సేవ, ప్రేమలలో, అచంచల శ్రద్ధ, భక్తి, పూర్ణ విశ్వాసంతో ఉండాలి. అతని ఆధ్యాత్మిక ప్రభావం వలన అభ్యాసిని అతని రూపం రంగు రేఖలలోకి మార్చగలగాలి. కర్బూజ కర్బూజనుచూసి రంగుమారుస్తుంది. అదే విధంగా సాధకుడు ఆ పూర్ణపురుషుని సాంగత్యం, సేవ, సత్సంగం ప్రభావంతో తను కూడా ఒకనాటికి పూర్ణపురుషుడవుతాడు. మొదటినుండీ అతను పొరపాట్లు, భ్రమలకు ఆహుతి కావటం వలన తానను తాను దానినుండి వేరుగా అనుకుని సుఖదుఃఖాల భాగస్వామి అవుతున్నాడు. అనేక రకాల కష్టాలను సహించు కుంటున్నాడు.

సంతుల సత్సంగం, సాంగత్యం, సేవల వలన సాధకుని అంతర్ముఖ నేత్రాలు తెరచుకుంటాయి. అతను సాధన అభ్యాసం చేస్తూ అంతిమ స్థితిని సులభంగా ప్రాప్తింపచేసుకుంటాడు. సాధనా అభ్యాసాలు చేస్తుండగా సాధకుని హృదయం శుద్ధం, పవిత్రం అయినప్పుడు అతడు తన స్వరూప ప్రభావాన్ని స్వీకరించి నిర్భయుడు, చింతారహితుడు, కామరహితుడు, శోకరహితుడు, వాసన రహితుడు అవుతాడు. అతని జీవితం ప్రపంచంలో ఉంటున్నా కమలం వలె అంటీ అంటనట్లు తయారవుతుంది. సతగురువు పూర్ణ పురుషుని అపారదయ వలన అతని అహంకారం దూరమై ఏ గమ్యానికి చేరుకోవాలని అభిలషించాడో ఆ పరమతత్వంతో (నిజస్వరూపంతో) కలసిపోతాడు.

పరమపురుషుని విశేష దయ, కృప ఆశీర్వాదాలతో పరమతత్వ ప్రాప్తి సులభంగా జరుగుతుంది.

" పారస్ అవుర్ సంత్ మే, యహీ అంతరో జాన్ ।
వహ లోహా కంచన్ కరే, యహ కర్ లే ఆప్ సమాన్" ॥

* * *

## పదవ ప్రకరణం

# కబీర్ సాహెబ్ దోహాలు

జిత్‌నే మత్ ఉత్‌నే మతా, బహు బానీ బహు భేష్ ।
సబ్ ఘట్ వ్యాపక్ సాయియాం. అగమ అపార్ అలేఖ్ ॥ 1

జాత్ జాత్ కే పాహునే,జాత్ జాత్ కే భాయ్ ।
సాహబ్ కీ సబ్ జాత్ హై, ఘట్ ఘట్ రహా సమాయ్ ॥ 2

జ్యోం నైనోం మే పుత్‌లీ, త్యోం ఖాలిక్ ఘట్ మాహిం ।
మూరఖ్ లోగ్ న జాని హైం, బాహర్ ఢూంఢన్ జాహిం ॥ 3

జ్యోం తిలోం మే తేల్ హై, జ్యోం చక్‌మక్ మే ఆగ్ ।
తేరా ప్రీతమ్ తుఝ్ మే, జాగ్ సకే తో జాగ్ ॥ 4

పుహుప్ మధ్య జ్యోం బాస్ హై, వ్యాప్ రహా సబ్ మాహిం ।
సంతోం మాంహి పాయియే, అవుర్ కహూం కుఛ్ నాహిం ॥ 5

జా కారణ జగ్ ఢూంఢియాం, సో తో ఘట్ హీ మాహి ।
పరదా దియా భరమ్ కా, తాతే సూఝై నాహిం ॥ 6

పావక్ రూపీ రామ్ హై, ఘట్ ఘట్ రహా సమాయ్ ।
చిత్ చక్‌మక్ లాగే నహీం, తాతే బుఝ్ బుఝ్ జాయ్ ॥ 7

జైసీ లకడీ ఢాక్ కీ, తైసీ హై యహ దేహ ।
వా మే ఆగ్ రహీ ఛుపీ, యామే పురుష అలేఖ్ ॥ 8

డాఢీ మూంఛ్ ముండాయ కర్ హోగయా ఘోటమ ఘోట్ ।
మన్ కో క్యోం నహీం మూండియే, జా మే భరే హైం ఖోట్ ॥ 9

కబీర్ సంగత్ సంత్‌కీ, నిత్ ప్రతి కీజే జాయ్ ।
దుర్‌మతి దూర్ బహావయీ, దేవే సుమతి బఢాయ్ ॥ 10

సత్సంగ్ సే సుఖ్ ఊపజే, సత్సంగ్ సే దుఃఖ్ జాయ్ ।
కహే కబీర్ తహాం జాయియే, సత్ సంగత్ జహాం పాయే ॥ 11

కబీర్ సంగత్ సాధ్ కీ, జౌ కీ భూసీ ఖాయ్ ।
ఖీర్ ఖాండ్ భోజన్ మిలే, సాకిత్ సంగ్ న జాయ్ ॥ 12

సంగత్ కీజే సంత్ కీ, జిన్‌కా పూరా మన్ ।
బే నసీబ్ కే దేత్ హైం, రామ సరీఖా ధన్ ॥ 13

కబీర్ సంగత్ సంత్‌కీ,జ్యోం గంధీ కీ వాస్ ।
జో కుఛ్ గంధీ దే నహీం, తో భీ వాస్ సువాస్ ॥ 14

ఏక్ ఘడీ ఆధీఘడీ, ఆధీ మే పుని ఆధ్ ।
కబీర్ సంగత్ సాధ్ కీ, కటే కోటి అపరాధ్ ॥ 15

సాధ్ సంగ్ అంతర్ పడే, ఐసా కబహుం న హోయ్ ।
కహ కబీర్ తిహు లోక మే, సుఖీ న దేఖా కోయ్ ॥ 16

కలహ కాల్ అవుర్ కల్పనా, సత్ సంగత్ మే జాయ్ ॥
తాసోం దుఃఖ భాగా ఫిరే, సుఖ్ మే రహా సమాయ్ ॥ 17

మథురా కాశీ ద్వారకా, హర్‌ద్వార్ జగన్నాథ్ ।
సాధ్ సంగ్ హరి భజన్ బిన్, కుఛ్ నహీం ఆవే హాథ్ ॥ 18

మేరే సంగీ దో జనా, ఏక్ సాధ్ ఏక్ రామ్ ।
వహ తో దాతా ముక్తి కే, యహ సుమిరావేం నామ్ ॥ 19

కబీర్ బన్ బన్ మే ఫిరా, ఢూంఢ ఫిరా సబ ఠామ్ ।
రామ సరిస్ జన్ ఢూంఢ లే, తబ పూరా హోయ్ కామ్ ॥ 20

కబీర్ సో దిన్ నిర్‌మలా, జా దిన్ సంత్ మిలాయ్ ।
అంక్ భరే భ్రమ జాయ్ భో, పాప దేహ కా జాయ్ ॥ 21

కబీర్ సంగత్ సాధ్‌కీ, నిష్పల్ కభీ న హోయ్ ।
చందన్ మిల్ చందన్ భయా, నీమ్ న కహసీ కోయ్ ॥ 22

కబీర్ సంగత్ సాధ్ కీ, జో కర్ జానే కోయ్ ।
సకల వృక్ష చందన్ భయే, బాంస్ న చందన్ హోయ్ ॥ 23

ఏక్ ఘడీ ఆధీ బడీ, భావ్ భగతి మే జాయ్ ।
సత్ సంగతి పహిలే మిలే, జమ కా భయ మిట్ జాయ్ ॥ 24

తే దిన్ గయే అకారథీ, సంగత్ మిలియో న సంత్ ।
ప్రేమ బినా పశు జీవనా, భక్తి బినా భగవంత్ ॥ 25

జా ఘర్ హరి కే భగత్ నహీం, సంత్ నహీం మహమాన్ ।
జా ఘర్ జమ డేరా కియో, తే ఘర్ జాయ్ మసాన్ ॥ 26

కబీర్ మన్ పంఛీ భయా, మన్‌మానే లహాం జాయ్ ।
జో జైసీ సంగత్ కరే, సో తైసా హో జాయ్ ॥ 27

బంధే కో బంధా మిలే, ఛూటే కౌన్ ఉపాయ్ ।
కర్ సంగత్ నిర్బంధ కీ, పల్ మే లేయ్ ఛుడాయ్ ॥ 28

జా పల్ దర్శన్ సంత్‌కా, తా పల్ కీ బలిహార్ ।
సత్త నామ రసనా బసే, లీజే జన్మ సుధార్ ॥ 29

రిద్ధి సిద్ధి మాంగూ నహీం, మాంగూ తుమ్ సే యేహ ।
నిశదిన్ దర్శన్ సాధ్ కా, కహేం కబీర్ మోహి దేయ్ ॥ 30

# పదకొండవ ప్రకరణం

## జీవన్ముక్త దశ - కబీర్ సాహెబ్ శబ్ద్

### శబ్ద్ (1)

సంతోఁ సహజ సమాధి భలీ ।
గురు ప్రతాప్ భయో జా దిన్ సే, సురత్ న అంత్ చలీ ॥ టేక ॥

ఆంఖ్ న మూందూ కాన్ న రూంధూఁ, కాయా కష్ట న ధారూఁ ।
ఖులే నైన్ మే హఁసి హఁసి దేఖూఁ, సుందర రూప నిహారూఁ॥

కహూఁ సోయీ నామ సునూఁ సోయి సుమిరన్, ఖావూఁ పీవూఁ సో పూజా।
గృహ ఉద్యాన్ ఏక్ సమ లేఖూఁ, భావ మిటావూఁ దూజా ॥

జహఁ జహఁ జావూఁ సోయి పరిక్రమా, జో కుఛ్ కరూఁ సో సేవా ।
జబ్ సోవూఁ తబ్ కరూఁ దండవత్, పూజూఁ అవుర్ న దేవా ॥

శబ్ద్ నిరంతర మనువా రాతా, మలిన్ వాసనా త్యాగీ ।
ఉఠత్ బైఠత్ కబహుఁ న బిసరే, ఐసీ తాడీ లాగీ ॥

కహే కబీర్ యహ ఉన్ముని రహనీ, సో పర్‌గట్ కర్ గాయీ ।
దుఃఖ్ సుఖ్‌కే ఏక్ పరే పరమ సుఖ, తిహి సుఖ రహా సమాయీ ॥

### శబ్ద్ (2)

సాధో ఏక్ ఆప్ సబ్ మాహీఁ ।
దూజా కరమ భరమ హై కృత్రిమ, జ్యోఁ దర్పణ మే ఛాహీ ॥ టేక్ ॥

జల్ తరంగ్ జిమి జల్ మే ఉపజే, ఫిర్ జల్ మాహిఁ రహాయీ ।
కాయా ఝాఁయీ పాంచ్ తత్వ కీ, బినసే కహాఁ సమాయీ ॥

యా విధి సదా దేహ గతి సబ్ కీ, యా విధి మనహిఁ విచారో ।
ఆపా హోయ్ న్యావ కరి న్యారో, పరమ తత్వ నిర్వారో ॥

సహజే రహే సమాయ్ సహజ్ మే, నా కహుఁ ఆయ్ న జావే ।
ధరై న ధ్యాన్ కరే నహిఁ జప తప, రామ రహీమ్ న గావై ॥

తీరథ్ బ్రత్ సకల్ పరిత్యాగే, సున్న్ డోర్ నహిఁ లావై ।
యహ దోఖా జబ సముఝ్ పరై, తబ్ పూజై కాహి పూజావే ॥

జోగ జుగతి మే భరమ న ఛూటే,జబ్ లగ్ ఆప్ న సూఝే ।
కహే కబీర్ సోయి సతగురు పూరా, జో నిజ ఆపా బూఝే ॥

## శబ్ద్ (3)

సాధో ఏక్ రూప్ సబ్ మాహీఁ ।
అపనే మన్ విచార్ కే దేఖో, అవుర్ దూసరా నాహీఁ ॥

ఏకై త్వచా రుధిర పుని ఏకై, విప్ర శూద్ర కే మాహీఁ ।
కహీఁ నారీ కహీఁ నర్ హోయ్ బోలే, గైబ పురుష వహఁ ఆహీఁ ॥

ఆప హీ గురు హోయ్ మంత్ర దేత్ హై, శిష్ హోయ్ సబహి సునాఁహీ ॥
జో జస్ గహే లహే తస్ మారగ్, తిన్‌కే సతగురు ఆహీఁ ॥

శబ్ద పుకార్ సత్య మయ భాఖే, అంతర్ రాఖే నాహీఁ ।
కహే కబీర్ జ్ఞాన్ జేహి నిర్మల్, బిర్‌లే తాహి లఖాహీఁ ॥

## శబ్ద్ (4)

మరహమ్ హోయ్ సో జానే సాధో, ఐసా దేశ్ హమారా హై ।
వేద కతేబ పార్ నహిఁ పావేఁ, కహన్ సునన్ సే న్యారా హై ।
జాత్ వరణ కుల్ కిరియా నాహీఁ సంధ్యా నియమ అచారా హై ।

బిన్ జల్ బూంద్ పడత్ జహఁ భారీ, నహీఁ మీఠా నహిఁ ఖారా హై ।
సున్న్ మహల్ మే నౌబత్ బాజే,కింగ్‌రీ బీన్ సితారా హై ॥

బిన్ బాదల్ జహఁ బిజిలీ చమకే, బిన్ సూరజ్ ఉజియారా హై ।
బినా నైన్ జహఁ మోతీ పోహే, బిన్ సుర్ శబ్ద పుకారా హై ॥

జో చల్ జాయ్ బ్రహ్మ జహఁ దర్‌సే, ఆగే అగమ అపారా హై ।
కహే కబీర్ తహఁ రహన్ హమారీ, బూఝే కోయీ గురుముఖ్ ప్యారా హై ॥

# శబ్ద్ (5)

సాధో సత్‌గురు అలఖ లఖాయా ।
జబ్ ఆప్ ఆప్ దరశాయా ॥

బీజ్ మధ్య జ్యోం వృక్షా దర్ సే, వృక్షా మధ్యే ఛాయా ॥
పరమాతమ మే ఆతమ దరసే, ఆతమ మధ్యే మాయా ॥

జ్యోం నభ్ మధ్యే సున్న్ దిఖాయే, సున్న్ అండ ఆకారా ।
నిః అక్షర్ సే అక్షర్ తైసే, క్షర్ అక్షర్ విస్తారా ॥

జ్యోం రబి మధ్యే కిరణ దేఖియే, కిరన్ మధ్య పరకాసా ।
పరమాతమ సే జీవ బ్రహ్మ ఇమి, జీవ మధ్య తెహి స్వాసా ॥

స్వాసా మధ్యే శబ్ద దిఖావే, అర్థ శబ్ద కే మాహీం ।
బ్రహ్మ సే జీవ జీవ సే మన్, యూ న్యారా మిలా సదా హీం ॥

ఆప హీ బీజ్ ఆప్ అంఖువాయీ, ఆప ఫూల్ ఫల్ ఛాయా ।
ఆప్ హీ సూర్ కిరన్ పర్‌కాశా, ఆప్ జీవ్ బ్రహ్మ మాయా ॥

అహంకార్ సున్న్ నభ్ ఆపహి, స్వాంస్ శబ్ద అర్థాయా ।
నిః అక్షర్, అక్షర్ క్షర్ ఆపహి, మన్ జీవ్ బ్రహ్మ సమాయా ॥

ఆతమ్ మే పరమాతమ దర్ సే, పరమాతమ్ మే ఝూయీ ।
ఝూయీ మే పరిఛాయీ దరసే, లఖే కబీరా సాంయీ ॥

# శబ్ద్ (6)

తన్ ధర్ సుఖియా కోయీ న దేఖా, జో దేఖా సో దుఃఖియా హో ।
ఉదయ అస్త కీ బాత్ కహత్ హో, సబ కా కియా వివేకా హో ॥ 1

ఘాటే బాఢే సబ కోయీ దేఖా,క్యా గృహీ వైరాగీ హో ।
శుక్ ఆచారజ్ దుఃఖ్ కే కారణ, గర్భ్‌సే మాయా త్యాగీ హో ॥ 2

జోగీ దుఃఖియా జంగమ దుఃఖియా, తాపస్ కో దుఃఖ దూనాహో ।
ఆశా తృష్ణా సబ్ ఘట్ వ్యాపీ, కోయీ మహల్ నా సూనా హో ॥ 3

సాంచ్ కహూం తో కోయీ న మానే, ఝూటా కహా నా జాయీ హో ।
బ్రహ్మ , విష్ణు, మహేశ్వర్ దుఃఖియా, జిన్ యహ రాహ చలాయీ హో ॥ 4

అవధూ దుఃఖియా భూపత్ దుఖియా, దుఃఖీ రంక్ బిపరీతీ హో ।
కహే కబీర్ సకల్ జగ్ దుఖియా, సంత్ సుఖీ మన్ జీతీ హో ॥ 5

# శబ్ద్ (7)

సంతో సమఝొ కా మత్ న్యారా, జో ఆతమ తత్వ విచారా ।
అవురన్ సే కహే ఆపా ఖోజో, ఆప్ అపనా నహిం జానే ॥
ముఖ కుఛ్ ఆన్ హిరదే కుఛ్ ఆనా, కైసే రామ పహిచానే ॥

ఔరోం సే కహే మోహ న కీజే, నిర్మోహీ హోయ్ రహియే ॥
మాయా మోహ సకల్ ఆప మే, యా దుఃఖ్ కా సోం కహియే ॥

ఔరన్ సే కహే తజో బడాయీ,ఆప్ బడాయీ చాహే ।
మాన్ బడాయీ చూటత్ నాహీం, ఝీనా పీర్ కహావే ॥
ఔరన్ సే కహే పక్ష న లీజే, ఆపా పక్ష్ న త్యాగే ।
కహన్ సునన్ కో సాధ్ కహావేం, సాంచ్ కహే రిస్ లాగే ॥

జబ్ లగ్ రాగ్ ద్వేష్ మన్ మాహీం, స్తుతి నిందా భాయే ।
తబ్ లగ్ త్రయ తాప నా ఛూటేం, కహా భయే భవ గాయే ॥

పద్ సాఖీ అవురన్ సమఝావే, ఆపే సమఝొ నాహీ ।
కహే కబీర్ రామ క్యోం దరసే, జబ దుబిధా మన్ మాహీం ॥

# శబ్ద్ (8)

హమారే మన్ కబ్ భజి హోం గురు నామ్ ॥ టేక ॥
బాల్ పనా ఖేలత్ హీ ఖోయో, యోవన్ వ్యాపా కామ్ ।
బూఢే భయే తన్ కంపన్ లాగే, లటకన్ లాగే చామ్ ॥ 1

కానన్ బహర్ నైన్ నహిం సూఝొ, భయే దాంత్ బే కామ్ ।
ఘర్ కీ తిరియా బిముఖ్ హోయ్ బైఠీ, పుత్ర్ కియో అపమాన్ ॥ 2

ఖటియా సే భుయియాం కర్ దీన్హే, జమ కా గడా నిసాన్ ।
కహత్ కబీర్ సునో భాయీ సాధో, దుబిధా మే నికసత్ ప్రాన్ ॥ 3

# శబ్ద్ (9)

సుఖ సింధ్ కీ సైర్ కా స్వాద్ తబ్ పాయిహై, చాహ కా చౌతరా భూలి జావై ।
బీజ్ కే మాంహీం జ్యోం వృక్ష విస్తార్ యోం, చాహ కే మాహీం సబ్ రోగ్ ఆవై ॥ 1

దృఢ వైరాగ్ మే హోయ్ ఆరూఢ్ మన్, చాహ కే చౌతరే ఆగ్ దీజే ।
కహే కబీర్ యోం హోయ్ నిర్బాసనా, తత్ సోం రత్ హోయ్ కాజ్ కీజే 2

## శబ్ద్ (10)

జగత్ మే కాహు న మన్ బస్ కీన్హా ॥ టేక ॥
భరత్ ఖండ మే భరత్ జో జోగీ, మృగ సుత్ మన్ హర్ లీన్హా
తా కారన్ నర దేహీ త్యాగీ, మృగ శరీర చిత్త్ దీన్హా ॥

సూఖే పత్ర పవన్ భఖ్ రహతే, పారాశర సే జ్ఞానీ ।
సోతో రూపదేఖ బనితాకో, కామ కుండలా ఠానీ ॥
శృంగీ ఋషి బన్ భీతర్ రహతే, విషయవికార్ న జానా ।
పఠయీ నారి భూప్ దశరథ నే, పకడ్ అజుధ్యా ఆనా ॥

పార్వతీ సీ పతినీ లఖయే, తిన్‌కా మన్ క్యాఁ డోలా ।
చకిత్ హుయే శివ దేఖ మోహినీ, హా హా కర్‌కే బోలా ॥

సోలహ సహస్ ఉర్‌బశీ జాకే, తాకా మన్ బౌరాన్హా ।
గౌతమ్ ఋషి కీ నారి అహిల్యా, తాహి దేఖ లలచానా ॥

నారద్ ముని సే తపసీ కహియే, కన్యా హాథ్ దిఖాయో
మాఁగూ రూప భూప శ్రీపతి కో, స్వాంగ్ బందర్ కో లాయో ॥

జమదగ్ని కీ నారి రేణుకా, జాత్ జమన్ జల్ భర్‌నే ।
మోహీ దేఖ భూప కీ లీలా, చకిత్ భయే దో నయనే ॥

ఏక్ హీ నాల్ కఁవల్ సుత్ బ్రహ్మా, జగ ఉపరామ్ కహాయే ।
కహే కబీర్ ఏక్ నామ భజన బిను, జీవ బిస్‌రామ న పాయే ॥

## శబ్ద్ (11)

జా కారణ జగ్ ఢూంఢియా, దేఖే దేశ్ విదేశ్ ।
పియా మిలన్ జబ్ హో గయా, ఆంగన్ హువా విదేశ్ ॥

బిన్ పావోంకా పంథ్ హై, బిన్ బస్తీ కా దేశ్ ।
బినా దేహ కా పురుష్ హై, కహే కబీర్ సందేశ్ ॥

మై బాసీ ఉస్ దేశ్ కా, జహాఁ సత్ పురుష్ కే ఆన్ ।
దుఃఖ్ సుఖ్ కుఛ్ వ్యాపే నహీఁ, సబ్ దిన్ ఏక్ సమాన్ ॥

మై బాసీ ఉస్ దేశ్ కా, జహా఼ బారహ మాస్ విలాస్ ।
ప్రేమ ఝురే విగసే కమల్, తేజ పుంజ్ పరకాశ్ ॥ 4

సంశయ కరూ఼ న మై డరూ఼ సబ్ దుఃఖ్ దయే నివార్ ।
సున్న్ శిఖర్ పర్ ఘర్ కియా, పాయా నామ అధార్ ॥ 5

ఉలట్ సమానా ఆప్ మే, ప్రగటీ జ్యోతి అనంత్ ।
సాహెబ్ సేవక్ ఏక్ సంగ్, ఖేలే఼ సదా బసంత్ ॥ 6

హిల్ మిల్ ఖేలూ఼ శబ్ద మే. అంతర్ రహీ న రేఖ్ ।
సమఝే కా మత్ ఏక్ హై, క్యా పండిత్ క్యా శేఖ్ ॥ 7

అలఖ లఖా లాలచ్ గయా, కహత్ న ఆవే బైన్ ।
నిజ మన్ ధంసా స్వరూప మే, సత్ గురు దీవీ సైన్ ॥ 8

గురు మిలే శీతల్ భయా, మిటీ మోహ తన్ తాప్ ।
నిశ్ వాసర్ సుఖ్ సిద్ధి లహూ఼, అంతర్ ప్రగటే ఆప్ ॥ 9

పవన్ నహీ఼ పానీ నహీ఼, నహీ఼ ధరతీ అకాశ్ ।
కహే కబీర్ తా దాస్ మే, మేరా హై పరకాశ్ ॥ 10

నామ రసాయన ప్రేమ రస, సేవత్ అధిక్ రసాల్ ।
కబీర్ పీవన్ కఠిన్ హై, మాంగే శీశ్ కలాల్ ॥ 11

జో కోయి సమఝే సైన్ సే, తాసో కహియే ధాయ్ ।
సైన్ బైన్ బూఝే నహీ఼, తాసో కహే బలాయ్ ॥ 12

లాలీ శివవ్రత్‌లాల్ కీ, జిత్ దేఖూ఼ తిత్ లాల్ ।
లాలీ దేఖన్ మై గయీ, మైభీ హో గయీ లాల్ ॥ 13

కహనా థా సో కహ చుకే, అబ్ కుఛ్ కహా న జాయ్ ।
ఏక్ రహా దూజా గయా, దరియా లహర్ సమాయ్ ॥ 14

హమ్ బాసీ ఉస్ దేశ్ కే, జహా఼ పార్‌బ్రహ్మ కా ఖేల్ ।
దీవా బలే అగమ్ కా, బిన్ బాతీ బిన్ తేల్ ॥ 15

రామ జపత్ నహీ఼ నామ కో, నామ జపత్ హై ధీర్ ।
తాహూ తే కుఛ్ పరే హై, తాకో జపే కబీర్ ॥ 16

:: ఇతి ::

# బసంత పంచమి 28-1-2012

సందర్భంగా వెలువడుతున్న గుప్త రహస్యం రెండవ భాగము

గ్రంథావిష్కరణ సందర్భంగా మహారాజీలకు, ఆచార్యులకు

సహృదయ పాఠకులైన సత్సంగీయులకు

హార్థిక అభినందనలతో...


# వేముల మార్కండేయ

## కిరాణం అండ్ జనరల్ మర్చంట్స్

ఇ.నెం. 6-8-36, రాగన్నదర్వాజ,

హన్మకొండ - 506011.

ఫోన్: 0870-2447515 (S), 9395185659 (R)

(డోర్ డెలివరీ సౌకర్యం కలదు)

### మావద్ద :

రాధాస్వామి సంత్ సాహిత్యం

దాతాదయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజ్

పరమ దయాల్ పండిత్ ఫకీర్ చంద్ జీ మహారాజ్‌ల

గ్రంథాలు తెలుగులో లభిస్తాయి.